వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 3, మార్చి 2025
16 పేజీలు



## మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు



జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

16లో..




# మమునూర్ విమానాశ్రయం సాధ్యమేనా..?

- నిధులు సరే.. భూసేకరణ ఎలా?
- గతంలో ప్రభుత్వ సర్వేలో తేలింది 694 ఎకరాల భూమి మాత్రమే
- మరో 250 ఎకరాలకు పైగా భూమి అవసరం
- ప్రభుత్వం నిర్ణయించిన ధరకు భూములు ఇవ్వమని తేల్చిచెప్పిన రైతులు

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో రెండో ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అవాంతరాలు అదిగమించినట్టయింది. కేంద్ర ప్రభుత్వం ఇక్కడ ఎయిర్ పోర్టును ఏర్పాటు చేసేందుకు ఇచ్చిన గ్రీన్ ఫీ సిగ్నల్ ఇవ్వడంతో మార్గం సుగమం అయినట్టే కనిపిస్తోంది. అయితే ప్రత్యక్షంగా ఎదురయ్యే సవాళ్లు అధిగమించడం ఎలా అన్నదే అసలు సమస్యగా మారింది. సుమారు 690 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ఎయిర్ పోర్టును అభివృద్ధి చేయాలంటే మరో 250 ఎకరాలకు పైగా భూమి అవసరం పడే అవకాశం ఉంది. ఇక్కడ ఉన్న రన్‌వే లు 1800 మీటర్ల పొడవు మాత్రమే ఉండగా వాటిని 2800 మీటర్ల వరకు విస్తరించాల్సిన ఆవశ్యకత ఉందని కేంద్ర ఉపరితల రవాణా మంత్రి కింజారపు రామోహన్ నాయుడు వెల్లడించారు. దీంతో ఇప్పుడున్న స్థలానికి అదనంగా భూమి అవసరం అని ఇందుకు సంబంధించిన భూ సేకరణ జరిపి రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్ పోర్ట్ ఆథారిటీకి అప్పగించాల్సి ఉంటుంది. మామ్నూరు బెటాలియన్ సమీపంలో ఉన్న ఈ ఎయిర్ పోర్టు గతంలో 1200 ఎకరాల విస్తీర్ణంలో ఉండేదని తెలుస్తోంది.

2లో..



# మూగ జీవాల అక్రమ రవాణా

- అక్రమంగా తరలిస్తున్న మూగ జీవాల పట్టివేత..
- రెండు కంటైనర్లలో మూగ జీవాలు..
- 65 పశువులను రాంపూర్ గోశాలకు తరలింపు : ఎస్సై తాజుద్దీన్..

ప్రభాతవార్త, ములుగు జిల్లా క్రైమ్: ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో అటవీ శాఖ కార్యాలయం చెక్ పోస్ట్ వద్ద ఆదివారం తెల్లవారు జామున ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా.. చర్ల నుండి హైదరాబాద్ కు అక్రమంగా పశువులు తరలిస్తున్న రెండు కంటైనర్లు వాహనాలను ఆపి తనిఖీ చేయగా ఎలాంటి రహదారి కొనుగోలు అనుమతులు లేకుండా మూగ జీవాలైన పశువులు ఒకదానిపై ఒకటి కిక్కిరిసి కట్టివేసి మూగజీవాలకు ఆహారం, తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 65 పశువులను చిత్రహింసలకు గురిచేస్తూ తరలిస్తుండడంతో పోలీసులు పట్టుకున్నారు.

2లో..







# అన్నదాతకు తప్పని యూరియా తిప్పలు

- బ్లాక్ మార్కెట్ కు తరులుతున్న యూరియా అధిక ధరలకు అమ్మకాలు
- బస్తాకు రూ.275 నుండి రూ. 350 వరకు అమ్మకాలు
- పట్టించుకోని జిల్లా వ్యవసాయ అధికారి

**ములుగు, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో అన్నదాతలు యూరియా కోసం నానా తంటాలు పడుతున్నారు. ప్రభుత్వము రైతన్నలకు సరిపడా యూరియాను సరఫరా చేస్తున్నామని పేర్కొంటున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదని పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వం జిల్లాలకు కేటాయిస్తున్న యూరియాను కొంతమంది అధికారుల కారణంగా యూరియా బ్లాక్ మార్కెట్కు తరలిపోతుందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీని ఫలితంగానే రైతులకు యూరియా అందక నానా అవస్థలు పడుతున్నారు.

2లో..

# మమునూర్ విమానాశ్రయం సాధ్యమేనా..?

మొదటిపేజీ తరువాయి

అయితే విమానయాన సేవలు లేకపోవడంతో క్రమక్రమంగా దురక్రామణకు గురైందని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సర్వే చేయిస్తే 694 ఎకరాల మేర భూమి మాత్రమే ఉందని తేలింది. దీంతో అప్పటికప్పుడు ఉన్న భూమిని కాపాడేందుకు రక్షణ చర్యలు చేపట్టారు. గతంలో వరంగల్ నగరానికి శివారు ప్రాంతంగా ఉన్న మామ్నూరు ఎయిర్ పోర్టు స్థలం చుట్టూ జనవాసాలు పెరిగిపోయాయి. ఎయిర్ పోర్టు పరిసర ప్రాంతాల్లో బహుళ అంతస్తుల నిర్మాణాలు కూడా ఉన్నాయి. ఎయిర్ పోర్టు రన్ వేకు కొద్ది దూరంలోనే లే అవుట్ చేసి విక్రయించిన వెంచర్లతో పాటు, గాడిపల్లి, నక్కపల్లి, గుంటూరు పల్లిలకు చెందిన భూములను సేకరించాల్సి ఉంది. ఇటీవల అధికారులు గాడిపల్లి, నక్కపల్లి, గుంటూరుపల్లికి చెందిన 233 మంది భూములు ఉన్నాయని వారికి పునరావాసం కల్పించాల్సి ఉందని నిర్ధారించారు. ఈ సందర్భంగా భూమికి భూమి ప్రత్యామ్నాయంగా ఇస్తామని చెప్పడంతో నిరాశ్రయులు సమ్మతించినప్పటికీ ఆ తరువాత ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లిస్తామనడంతో వారు భూ సేకరణకు సమ్మతించేది లేదని తేల్చి చెప్పారు. !!! మామ్నూరు ఎయిర్ పోర్టును విస్తరించేందుకు అత్యంత కీలకమైన ఘట్టం భూసేకరణ కాగా ఈ ప్రాంతం అంతా కూడా గ్రేటర్ వరంగల్ పరిధిలో కలిసిపోయింది. సమీప గ్రామాల్లో వెంచర్లు కూడా వెలవడంతో వ్యవసాయ భూములతో పాటు కమర్షియల్ ప్లాట్లుగా మారిపోయాయి. దీంతో పునరావాసం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కెటాయించిన రూ.205 కోట్లు సరిపోయే అవకాశం అయితే లేదని తెలుస్తోంది. మరిన్ని నిధులు కెటాయించాల్సి ఉన్నప్పటికీ వ్యవసాయ భూములకు ఇచ్చే పరిహారం కంటే నివేశన స్థలాలు, నిర్మాణాలకు సంబంధించిన పరిహారం చాలా ఎక్కువ కానుంది. ఇందుకు సంబంధించి భారీగా నిధులు కెటాయించాల్సి న అవసరం అయితే రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది.

ఉమ్మడి రాష్ట్రంలో పలుచోట్ల ఎయిర్ పోర్టుల నిర్మాణం చేసేందుకు ఎయిర్ పోర్టు అథారిటీ రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఎంఒయూ జరగగా, మామ్నూరు వద్ద సర్వే కోసం రూ. 6 కోట్లు కేంద్రం కెటాయించగా ఉమ్మడి రాష్ట్రంలోని వివిధ ఎయిర్ పోర్టుల వద్ద మౌళిక సదూపాయాలు కల్పించందుకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రూ. 59 కోట్లు కూడా వెచ్చించింది. అయితే ఈ సమయంలో మామ్నూరు ఎయిర్ పోర్టు వద్ద మాత్రం మౌళిక వసతుల కల్పన అంశం మరుగున పడిపోయింది. 2020లో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు మామ్నూరు పోర్టు గురించి సర్వే చేశారు. రన్ వే పనితీరు, ఎయిర్ పోర్టు విస్తీర్ణం తదితర అంశాలపై నిపుణులు. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఫిజుబులిటీ ఎంతమేర ఉంది అన్న విషయంపై జరగిన సర్వే రిపోర్టును అధ్యయనం చేయాల్సి న అవసరం ఉంది. అప్పుడు మామ్నూరు ఎయిర్ పోర్టు ఫస్ట్ గ్రేడ్ లో లేదన్న ప్రచారం జరిగింది కానీ అధికారికంగా మాత్రం ఎవరూ ప్రకటించలేదు. స్వరాష్ట్రం వచ్చిన తరువాత ఉడాన్ స్కీం కింద మామ్నూరును చేర్చాలని కోరుతూ కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర మంత్రికి వినతి చేశారు. అయితే ఇందుకు సంబంధించిన డీపీఆర్ ఇవ్వాలని కేంద్రం కోరగా ఇందుకు సంబంధించిన ప్రక్రియ అర్ధాంతరంగా ఆగిపోయింది. 2002లో మరోసారి కేసీఆర్ ప్రభుత్వం మామ్నూరు ఎయిర్ పోర్టును ఉడాన్ స్కీంలో చేర్చాలని వినతి చేయగా జీఎంఆర్ సంస్థ అభ్యంతరం వ్యక్తం చేసింది. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 150 కిలో మీటర్ల దూరం వరకు ఎయిర్ పోర్టుల నిర్మాణం చేపట్టరాదని ఒప్పందం ఉందని మామ్నూరులో విమానాశ్రయం కట్టవద్దని తేల్చి చెప్పింది. ట్రైపార్టీ ఒప్పందం మేరకు కొత్త ఎయిర్ పోర్టుల ఏర్పాటు సరికాదని జీఎంఆర్ ప్రతినిధులు అభ్యం తెలపడంతో తెలంగాణలో రెండో ఎయిర్ పోర్టు నిర్మాణం చేయాలన్న ప్రతిపాదనలకు బ్రేకులు పడ్డాయి. 5.2 క్లాజ్ మినహాయింపు ఇవ్వాలని తాజాగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం జీఎంఆర్ ముందు ప్రతిపాదన పెట్టగా ఇందుకు సమ్మతించింది. దీంతో జీఎంఆర్ సంస్థ నిర్ణయానికి సంబంధించిన డాక్యూమెంట్లు విమానయాన శాఖకు చేరాయి. ఎయిర్ పోర్ట్ అథారిటీ కూడా ఇందుకు సమ్మతిస్తూ కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపడంతో కేంద్రం ఇందుకు మామ్నూరు ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో మామ్నూరు ఎయిర్ పోర్టుకు మోక్షం కలిగినప్పటికీ భూ సేకరణ అంశమే సవాల్ గా మారనుంది. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు కెటాయించాల్సి న అవసరం అయితే ఉంటుంది కానీ, 2020లో నిపుణులు ఇచ్చిన ఫిజుబులిటీ సర్టిఫికెట్ అంశాన్ని పరిగణనలోకి తీసుకున్నట్టయితే అసలు విషయం తేలనుంది.

## అన్నదాతకు తప్పని
# యూరియా తిప్పలు

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వపరంగా కేవలం రూపాయలు 275 లకు అమ్మాల్సి న యూరియాను ఫర్టిలైజర్ యజమానులు రూ. 350 వరకు విక్రయిస్తున్నారు. రైతన్నల నిస్సాయతను ఆసరాగా చేసుకుని వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ములుగు జిల్లాలో ప్రధాన నీటి వనరులైన రామప్ప లక్నవరం మల్లూరు ప్రాజెక్టులు తోపాటు పలు కుంటలు, చెరువులు ఉన్నాయి. ఈ సంవత్సరము చెరువులు కుంటల్లో సాగునీరు సరిపడ ఉండడంతో పాటు ప్రభుత్వము సన్నధాన్యానికి బోనస్ రూపాయలు 500 చెల్లిస్తామని ప్రకటించడంతో జిల్లా వ్యాప్తంగా రైతాంగము సన్నధాన్యం సాగు వైపు మొగ్గు చూపారు. ప్రస్తుతం వరి నాట్లు వేసి నెల రోజులు కావస్తుండడంతో రెండు డోసులు యూరియా ఇప్పటికే చల్లాల్సి ఉండగా యూరియా కొరతతో కొంతమంది రైతులు ఒకేసారి యూరియా చల్లడం జరిగింది.

ప్రభుత్వ ధర యూరియా 50 కిలోల బస్తాకు రూ. 270 ఉండగా హమాలీ ఖర్చులతో కలిపి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రూ. 275 లకు విక్రయిస్తున్నారు. ఆగ్రోస్ కేంద్రాల్లో మాత్రం 300 రూపాయలకు విక్రయిస్తుండగా ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపుల యజమానులు 50 కిలోల బస్తాకు రూ. 330 నుండి రూ. 350 వరకు రైతుల నుండి వసూలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్న వ్యవసాయ అధికారులు నామమాత్రంగా ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ములుగు జిల్లాలో మండల వ్యవసాయ అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు చేపడుతూ అధిక ధరలకు ఎరువులను అమ్మకుండా నియంత్రించాల్సి న జిల్లా వ్యవసాయ అధికారి తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో వ్యాపారులు ఇస్తారాజ్యంగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. జిల్లా కేంద్రాల్లోనే కొన్ని ఫెర్టిలైజర్ షాపుల్లో యూరియాను 350 రూపాయల వరకు విక్రయిస్తున్నారంటే వారికి వ్యవసాయ అధికారుల అండదండలు ఉన్నాయని బాహటంగా రైతులు పేర్కొంటున్నారు.

# మూగ జీవాల అక్రమ రవాణా

మొదటిపేజీ తరువాయి

లారీ డ్రైవర్, క్లీనర్ ఎండి ఈసా, మారపాక రాజు, ఎండి అజిత్ అలీ ఖాన్, జియాముద్దీన్, లకావత్ బాలరాజు, సాంబశివుడు, ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా.. ఏటూరునాగారంకు చెందిన ఎండి ఈసా చర్ల ప్రాంతం చుట్టుపక్కల గ్రామాల వద్ద పశువులను కొనుగోలు చేసి వాహనాలలో హైదరాబాద్ తరలించి అమ్మకాలు జరుపుతూ లాభాలు అర్జిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు. పశువులను వెటర్నరీ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి రాంపూర్ గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తే ఊరుకునేది లేదని, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందిలు పాల్గొన్నారు.





# రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం

**ఖమ్మంకల్చరల్, మార్చి 2 ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయి. శనివారం నెలవంక కనిపించడంతో ఆదివారం నుంచి నెల రోజుల పాటు ముస్లింలు ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్ధనలు చేయనున్నారు. రంజాన్ నెల ప్రారంభం కావడంతో మజీద్లను అందంగా అలంకరించారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్ధనలు చేసేందుకు వీలుగా మజీద్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రంజాన్ నెల ప్రారంభం కావడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సందడి నెలకొంది. మజీద్లలో ప్రత్యేక ప్రార్ధనలు ప్రారంభమయ్యాయి. నగరంలో రంజాన్ సందడి మొదలైంది. రంజాన్ మాసం పురస్కరించుకొని వ్యాపార లు, ఉద్యోగుల కోసం ప్రభుత్వం ప్రత్యేక మినహాయింపులను ఇచ్చింది. రాత్రి పూట ఎక్కువ సమ యం దుకాణాలు తెరిచి ఉంచుకునేలా ప్రభుత్వం అనుమతిచ్చింది. ప్రభుత్వం ముస్లిం ఉద్యోగులు 3 ఒక గంట ముందే ఇంటికి వెళ్లిపోయేలా ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది.

# క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అవసరం

## వి.డి.వోస్ కాలనీ రెజోనెన్స్ ఇన్ఫో పాఠశాలలో వీడ్కోలు

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 2, ప్రభాతవార్త:**

వి.డి.వోస్ కాలనీ రెజోనెన్స్ ఇన్ఫో పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోల వేడుక జరిగింది. ఎప్పుడూ పుస్తకాలతో కుస్తీపట్టే చిన్నారులు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. వేదిక చప్పట్లతో మారుమ్రోగింది.కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ , రెజొనెన్స్ డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్ , కె శ్రీధర్రావుగారు, నీలిమ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీవితంలో ప్రధానమైన అంశాలు తల్లిదండ్రులు గురువులు. గురువు దేశ ప్రతిష్ట, ఉన్నత శిఖరాలు ఎదగటానికి బాలబాలికలు విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణతోడ్పడుతుందని అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన మన రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో మాత్రమే జరుగుతుందని తెలియజేశారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించరాదన్నారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ, విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ సామాజిక అవగాహన పెంచే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దుతున్నామని ఆయన తెలిపారు. విద్యార్థులకు మొదటి గురువులు తల్లిదండ్రులైతే, వారి తరువాత అధ్యాపకులదే ప్రముఖ స్థానమని, కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ఆటపాటలతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులు ముందుండే విధంగా తమ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలిమ, ప్రిన్సిపల్ గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.




# సమాజానికి ఆదర్శప్రాయుడు శ్రీపాదరావు

## జయంతి సందర్భంగా పోలీసుశాఖ నివాళి

**క్రైమ్ ఖమ్మం మార్చి 2 ప్రభాతవార్త**

నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల అభివృద్ధి మీద దృష్టి సారించి సమాజానికి ఆదర్శప్రాయుడుగా నిలిచిన దుద్దిళ్ల శ్రీపాదరావు ఆదర్శప్రాయుడని పోలీసు శాఖ ఘనంగా నివాళులర్పించింది, ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ దివంగత శ్రీపాదరావు జయంతి నిర్వహించారు, పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన వేడుకలలో పోలీస్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుండి ఎదిగి రాజకీయ నాయకుడు పదవికి ఉన్న తెచ్చిన మహానుభావుడని పేర్కొన్నారు, ప్రజల కష్ట సుఖాలు తెలిసిన మహా మేధావి అని ఉమ్మడి రాష్ట్రంలో చదరని ముద్ర వేసుకున్నారని కొని ఆడారు, 1999 ఏప్రిల్ 13 మహాదేవపూర్ మండలం అన్నారా సమీపంలో అప్పటి పీపుల్స్ నక్సలైట్లుహత్య చేయడం విషాదకర ఘటనని గుర్తు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ లు నరేష్ కుమార్ ,ప్రసాదరావు కుమార్ స్వామి , ఆ రైలు అప్పలనాయుడు, శ్రీశైలం, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు

# కాటారం వార్త

## జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన అనయ

కాటారం, మార్చి 2, ప్రభాతవార్త



తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేషనల్ ఛాంపియన్ షిప్ కోసం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కొల్లూరు హైదరాబాద్లోని జరిగిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో రామిళ్ల అనయ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 3వ స్థానంలో బ్రాంచ్ మెడలన గెలుచుకున్నట్లు తెలిపారు. ఈనెల 17న గుంటూరులో జరుగబోయే జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా కోచ్‌లు డి.శ్రీనివాస్, అభిషేక్‌లు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మాస్టర్ గేమ్ ఫెడరేషన్ అధ్యక్షులు రామారావు, తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు రాజు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ హైదరాబాద్ పాల్గొన్నట్లు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**-విద్యుత్ ఏఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి**

మహాముత్తారం, మార్చి 2, ప్రభాతవార్త

మహాముత్తారం ఫీడర్‌లో విద్యుత్ లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగుతున్నట్లు మహాముత్తారం విద్యుత్ శాఖ ఏఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి తెలిపారు. కావున నేడు ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని వారు పేర్కొన్నారు. సంబంధిత విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

## ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు

మల్హర్ రావు, మార్చి 2, ప్రభాతవార్త



మండలం లోని కొయ్యూరు సెంటర్ లో ఆదివారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీ పాద రావు 88వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపతిరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాద రావు ఒకరని వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాద రావు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారన్నారు అలాంటి నాయకుని అకాల మరణం మంథని ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్ళడానికి తన తనయుడు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చారని తండ్రి ఆశయ సాధనలో అన్నకు తోడుగా శ్రీను బాబు మంథని ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో జయశంకర్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు దండు రమేష్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అయిత రాజిరెడ్డి, మాజీ జడ్పిటిసి అయిత కోమల, మండల్ యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి , జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రాహుల్, మండల్ మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ, సీనియర్ నాయకులు తాడిచర్ల గ్రామ అధ్యక్షుడు ఇందారపు చంద్రయ్య, లకావత్ సురేందర్ , కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు యూత్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మల్హర్ రావు, మార్చి 2, ప్రభాతవార్త



మండలంలోని అడ్వలపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన భూపాలపల్లి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుడు అజ్మీర సమ్మయ్య నాయక్ పుత్రిక రచన -పృథ్వీ రాజ్ నాయక్ వివాహ వేడుకలలో మరియు కిషన్ రావు పల్లి గ్రామంలో సంధ్యారాణి - ప్రశాంత్ మరియు మల్లారం గ్రామంలో సుంకు రామన్న పటేల్ పుత్రిక హర్షిత పటేల్ - పవన్ కుమార్ పటేల్ వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధుకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పాల్గొన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు

మహాముత్తారం, మార్చి 2, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్, దివంగత నేత స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు 88వ జయంతి సందర్భంగా ఆదివారం మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వక్కల నదవలి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శ్రీపాద రావు జయంతి సందర్భంగా కేక్ కటింగ్ చేసి అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాద రావు ఒకరని, వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాద రావు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారన్నారు. అలాంటి నాయకుని అకాల మరణం మంథని ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనను ముందుకు తీసుకువెళ్లడానికి తన తనయుడు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొస్తున్నారని తెలిపారు. తండ్రి ఆశయ సాధనలో అన్నకు తోడుగా శ్రీను బాబు మంథని ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని తెలిపారు.శ్రీపాద రావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకి, ఉప ముఖ్యమంత్రి వర్యులకి, మంత్రులకి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగమళ్ల దుర్గయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ వంశీరాజ్, పాక్స్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, మాజీ కోఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, మాజీ జెడ్పిటిసి చిడం బాపు, మండల పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం రాజబాబు, రాజు నాయక్, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ అట్టెం రమేష్, సెక్రటరీ మోత్కూరి రవి, మండల ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, జీసిసి డైరెక్టర్ రాంనేని వెంకటరాజం, మహాముత్తారం బోర్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు లింగమళ్ల రాజయ్య, మాలోతు నవరాం నాయక్, మహాముత్తారం టౌన్ యూత్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షుడు మాడెం ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం లింగయ్య, తాటి పోచయ్య, చిట్యూరి అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు, హట్కా ర్ రాకేష్, లింగమళ్ల రాజు, కొండ గొర్ల అశోక్, ఆత్కూరి భాస్కర్,తిరుపతి, వెంకటేష్, పిట్టలబాపు , వావిళ్ళ రవీందర్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ధన్వాడలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

కాటారం, మార్చి 2, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గ ప్రాంతానికి శ్రీపాదరావు కృషి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చల్ల వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, బోడ నరేష్, శ్రీకాంత్ గౌడ్, చీకట్ల వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## డేంజర్ జోన్ లో తవ్వకాల ఆపాలి

**భూనిర్వాసితుల ఫిర్యాదు**

మల్హర్ రావు, మార్చి 2, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ఎస్సీ కాలనీకి కేవలం 500 మీటర్ల పరిధిలో తవ్వకాలు చేపట్టడంపై భూ నిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. తాడిచెర్ల కాపురం భూ ఉపరితల గనులలో సర్వం కోల్పోయి డేంజర్ జోన్ లో బతుకుతున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోగా శనివారం అర్ధరాత్రి ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇండ్ల పక్కనే తవ్వకాలు చేపట్టడానికి స్థానిక బొగ్గు గనుల నిర్వహించే ఏఎమ్మార్ సంస్థ ప్రయత్నించడంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం సమితి అధ్యక్షుడు కేసారపు రవి ఆధ్వర్యంలో కొయ్యూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. డేంజర్ జోన్ లోని ఇండ్లకు కేవలం 500 దూరంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి సంస్థ ప్రయత్నించడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే బ్లాస్టింగ్ వలన దెబ్బతిన్న ఇండ్లలో ఉంటున్న ప్రజలు ఇంటి పక్కనే మట్టిని డంపు చేస్తే తినే ఆహార పదార్థాలు సైతం దుమ్ము ధూళి మట్టితో నిండిపోతాయని వర్షాకాల సమయంలో పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జెన్కో డేంజర్ జోన్ లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు.ఏఎమ్ఆర్ సంస్థ తిరిగి ఇలాంటి ప్రయత్నాలు చేస్తే తీవ్ర పోరాటం తప్పదని భూ నిర్వాసితులు హెచ్చరించారు.

## ఎడ్లపల్లిలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

మల్హర్ రావు, మార్చి 2, ప్రభాతవార్త

మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ సమ్మయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో జన్మించి మహానేతగా ఎదిగిన శ్రీపాదరావు ను ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని, నిత్యం ప్రజాసేవకే పరితపించిన శ్రీపాదరావు ప్రజల కోసమే ప్రాణాలు వదిలారని ఆయన అన్నారు.తండ్రి స్ఫూర్తితో పనిచేస్తూ మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర ఐటీ , పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శ్రీను బాబుల నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందని డాక్టర్ సమ్మయ్య అన్నారు. సీనియర్ నాయకులు బత్తుల తిరుపతి,తొగరి శంకర్, బాలాజీ రాజేందర్, అక్కిన వేణి మాంతయ్య, జోడు చంద్రయ్య, కామ వెంకటేశ్వరరావు, వావిలాల బాపు, మంథని లచ్చయ్య, ఎక్స్ వార్డ్ మెంబర్ మెరుగు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు మంథని రాజ్ కుమార్, మద్దెల రాజబాబు, ఎండి సిరాజు, బూత్ కమిటీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ లక్ష్మీరాజం, యూత్ నాయకులు చింతకింది సుధీర్ పాల్గొన్నారు.

# చేయని పనులకు స్వీట్లు పంచుకుంటున్నారు

### మీకు దమ్మంటే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ చేపట్టండి

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ కామెంట్స్

*మార్చి 2, ప్రభాతవార్త బాలసముద్రం :*

చేయని పనికి స్వీట్లు పంచుకుంటున్నారు, మీకు దమ్మంటే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ చేపట్టాలని ప్రభుత్వ చీఫ్ విప్ మాజీ ఎమ్మెల్యే దాసరి వినయ్ భాస్కర్ అన్నారు ఈరోజు బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ లు వరంగల్ ను పట్టించుకోలేదు అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్రం సాధించడమే కాకుండా.. ఏ వనరులు మన దగ్గర ఉన్నాయి అని ఉద్యమ నేత అన్ని ప్రాంతాలు తిరుగారు, విభజన చట్టంలోనూ వరంగల్ కు కావాల్సిన అంశాలను ప్రస్తావించారు. కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం విభజన చట్టంలో పొందుపరిచేలా చేసిన గొప్ప నాయకులు కేసీఆర్ అని అన్నారు. వీటన్నింటికీ కనెక్టివిటీ ఉండాలని తెలంగాణ ఏర్పడిన తర్వాత అప్పటి సీఎం కేసీఆర్ 2014 లోనే ఎయిర్ పోర్ట్ పొందుపరిచారు.జిఎంఆర్ 150 కిలోమీటర్ల లోపు ఎయిర్ పోర్టు ఉండొద్దని ఎం ఓ యు కుదుర్చుకున్నారు. హైదరాబాద్ తో ధీటుగా వరంగల్ ను అభివృద్ధి చేసేందుకు టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేసాము అని అన్నారు. 10 ఏళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసాము. బి ఆర్ ఎస్ ప్రభుత్వ అప్పటి ఒత్తిడి ఫలితంగానే ఎయిర్ పోర్టు కు గ్రీన్ సిగ్నల్ వచ్చింది అని అన్నారు. చేయని పనులను మేమే చేశాం అని చెప్తున్నారు.. ఇదంతా చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు అని అన్నారు. ప్రజలను మభ్య పెట్టే పనులు చేయకండి, వరంగల్ లో 24 అంతస్తుల ఆస్పత్రికి నిధులు తీసుకురండి, మేము చేసిన వాటికి రంగులు వేసుకుని మేమే చేశామని చెప్పుకోవడం మంచి పరిణామం కాదు అని విమర్శించారు.

**మాజీ ఎంపీ వినోద్ కుమార్ కామెంట్స్**

నిన్న మామునూరు ఎయిర్ పోర్టుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాము. కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. రేవంత్ రెడ్డి నేను తీసుకొచ్చిన చెప్పుకోవడం తెలంగాణ ప్రజలను, ఉద్యమాన్ని, ఉద్యమకారులను కించపర్చుడమే, మామునూరు ఎయిర్ పోర్టు రెండవ ప్రపంచ యుద్ధం జరిగేటప్పుడు ఎయిర్ స్ట్రిప్ గా ఏర్పాటు చేశారు. నేను స్కూల్ విద్యార్థిగా ఉన్నప్పుడు1976, 78 కాలంలో వాయు దూత్ సర్వీస్ నడిచేది.. 1980 తర్వాత మూత పడింది. ఎన్సిసి, ఎయిర్ ఫోర్స్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చేవాళ్ళు దురదృష్ట వశాత్తూ ఆ రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం శ్రద్ధ పెట్టి ఉంటే మామునూరు ఎయిర్ పోర్టు మరోలా ఉండేది. చిత్తశుద్ధి లేక ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోదాంగా మారింది, నేను ఎంపీగా ఉన్నప్పుడే అప్పటి కేంద్ర మంత్రి ప్రఫుల్ పటేల్ కు ప్రశ్న రాస్తే .. శంషాబాద్ కు 150 కి. మీ దూరంలో పెట్టొద్దని జీఎంఆర్ సంస్థకు 25 ఏళ్లు రాసిచ్చాం అని 2005 2006 లో రిప్లై వచ్చింది .. ఆ అగ్రిమెంట్ మేరకు అందరూ ఆగిపోయారు తెలంగాణ ఏర్పడ్డ తొలి రోజుల్లోనే మొదటి సీఎం కేసీఆర్ కృషి చేశారు.. జీఎంఆర్ ఎయిర్ పోర్ట్ లో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఉంటుందని ప్రయత్నం చేసి జీఎంఆర్ వాళ్ళను ఒప్పించాం కేంద్రమంత్రి హర్ దీప్ సింగ్ పూరిని కేటీఆర్ తో కలిసి వెళ్లి మామునూరు అంశం మాట్లాడి ఒప్పించాం అని అన్నారు.బి ఆర్ ఎస్ కృషి లేదని బీజేపీ, కాంగ్రెస్ చెప్పే ప్రయత్నం చేస్తున్నది, బీజేపీ, కాంగ్రెస్ కొట్లాట చూస్తే నవ్వొస్తుంది అని అన్నారు. మేము చేసిన ప్రయత్నాలు చెప్పాల్సిన అవసరం లేదు.. తెలంగాణ కోసం పుట్టిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ. శంషాబాద్ విమానాశ్రయంలో రోజు లక్ష మంది ప్రయాణిస్తున్నారు. శంషాబాద్ ఎయిర్పోర్ట్ బాంబేను అధిగమిస్తోంది.. హైదారాబాద్ ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టు ఇంటర్నేషనల్ హబ్ కాబోతున్నది, ఉత్తర తెలంగాణ జిల్లాలకు సర్వీసెస్ అందించడానికి మామునూరు ఎయిర్ పోర్ట్ కీలకం కానుంది, రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేస్తున్నాం.. ఫ్లయింగ్ ట్రైయినింగ్ ఆర్గనైజేషన్ మామునూరుకు తీసుకురావాలి.. బోయింగ్, ఎయిర్ బస్, ఇండిగో లాంటి అనేక విమానయాన సంస్థల విమానాల రిపేరింగ్ సెంటర్స్ వరంగల్ కు రావాలి అని అన్నారు. నాగ్ పూర్, అమరావతికి ఫ్లయింగ్ ట్రైయినింగ్ ఆర్గనైజేషన్ తీసుకెళ్లాలని పోటీగా ఉన్నారు.. పన్ను రాయితీలు ఇచ్చి మామునూరుకు తీసుకురావాలి వాయుదూత్ లా నాలుగు విమానాలు నడిపి ఇక్కడ విమానాలు నడుస్తలేవు అని మూసివేసే విధంగా చేయొద్దు ఈ ప్రాంతంలో బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు ఉన్నారు.. నిధులు కేటాయించే విధంగా కృషి చేయాలి, 253 ఎకరాల తీళిళీ హయాంలోనే గుర్తించి రైతులతో సంప్రదింపులు జరిపాము మామునూరు ఎయిర్ పోర్టు క్రెడిట్ వీసమెత్తు కూడా రేవంత్ రెడ్డికి దక్కదు, ఇది 15 ఏళ్ల పోరాట ఫలితం అని చెప్పి ఉంటే మేము మాట్లాడే వాళ్ళం కాదు, మాము నూరు ఎయిర్ పోర్టు 15 20 ఏళ్ల కృషి,



## అరుణాచలగిరి ప్రదక్షణకు ప్రత్యేక రాజధాని ఏసీ బస్సు

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను

*మార్చ్ 2, ప్రభాతవార్త బాలసముద్రం :*

మార్చి 12న మధ్యాహ్నాము 03.00 గంటలకు హన్మకొండ బస్టాండ్ నుండి అరుణాచలగిరి ప్రదక్షిణకు వరంగల్1 డిపో ప్రత్యేక రాజధాని ఏ/సి బస్సు. తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు శుభవార్త తెలియజేసింది. పౌర్ణమి సందర్భంగా మార్చి 14 న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణ కు ప్రత్యేక రాజధాని ఏ/సి బస్సు ను నడపాలని గిబిళీళిగిది వరంగల్1 డిపో ఏర్పాటు చేయడము జరిగింది. రాజధాని ఏ/సి బస్సు మార్చి 12న మధ్యాహ్నాము 03.00 గంటలకు హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి మార్చి 13వ తేదీ ఉదయము 06:00 గంటలకు ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనము మరియు మధ్యానము 01:00 గంటలకు వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం సాయంత్రం 07.00 గంటలకు అరుణాచలం చేరుకుంటుంది. అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత 14 మార్చి 2025 మధ్యానము అరుణాచలం నుంచి బయలుదేరి 15 మార్చి 2025 ఉదయము శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నదికి వెళ్తుంది. అక్కడ దర్శనానంతరం హన్మకొండ కు చేరుకుంటుంది.. అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలాగా



టీ.జి.ఎస్.ఆర్టీసీ అందిస్తోంది. ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.6000 గా పిల్లలకు రూ.4500 గా సంస్థ నిర్ణయించింది. అన్ని సెస్ చార్జీలు టోలు టాక్సులు మరియు బోర్డర్ టాక్స్ కలుపుకొని టూర్ ప్యాకేజీ గా అందిస్తుంది. పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదక్షిణ కు భక్తుల రద్దీ దృష్ట్యా హన్మకొండ బస్ స్టేషన్ నుంచి ప్రత్యేక రాజధాని ఏ/సి బస్సు ను టీ.జి.ఎస్.ఆర్టీసీ వరంగల్1 డిపో ఏర్పాటు చేసింది. ఈ సదుపాయాన్ని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకోవాలి. ఈ అరుణాచల గిరి ప్రదక్షిణ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.6000 గా పిల్లలకు రూ.4500 గా సంస్థ నిర్ణయించింది. వరంగల్, హనుమకొండ, కాజీపేట మరియు చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ దగ్గరలోని హనుమకొండ బస్టాండ్ తో పాటు సమీప టీ.జి.ఎస్.ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోనూ బుక్ చేసుకోవచ్చు. ఈ టూర్ ప్యాకేజీకి సంబందించిన పూర్తి సమాచారం కోసం 9959226047, 7382855793, 9494107944, ఫోన్ నంబర్లను సంప్రదించగలర్తు అని టీ.జి.ఎస్.ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయ భాను ఒక ప్రకటనలో తెలిపారు.

## పీరని ప్రవీణ్ గారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి.

*రాయపర్తి ప్రభాతవార్త మార్చి 2*

రాయపర్తి మండల కేంద్రంలో పట్టణ యువజన నాయకులు పిరేణి ప్రవీణ్, స్వాతి ల వివహమహోత్సవా వేడుకలో పాల్గొని వదువరులకు నూతన వస్త్రాలను బహుకరించి ఆశీర్వదించిన ..పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు. ఝాన్సి రెడ్డి గారి వెంట బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, మండల పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, ఉన్నారు.






## రాయపర్తి మండలం ఏకీతుండాలో దుర్గమ్మ, నూతనంగా బొడ్రాయి, హనుమాన్, పండుగల మహోత్సవం.

*రాయపర్తి ప్రభాతవార్త మార్చి 2*

రాయపర్తి మండలంలోని ఏకే తండాలో నూతన బొడ్రాయి పండుగ, నూతన హనుమాన్ విగ్రహా ప్రతిష్టపన, మరియు దుర్గమ్మ పండుగలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు.పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు.రాయపర్తి మండలంలోని ఏకే తండా గ్రామంలో



నిర్వహించిన బొడ్రాయి పండుగ, దుర్గమ్మ పండుగ, మరియు నూతన హనుమాన్ విగ్రహా ప్రతిష్టపన కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి పండుగలు మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజాన్ని ఏకం చేస్తాయని, సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అదనంగా, వారు గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే గారి మద్దతుతో తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు...ఝాన్సి రెడ్డి గారి వెంట బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు, ఉన్నారు.

## విమానాశ్రయం ఏర్పాటు హర్షనీయం.

### దేశ ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం.

### బిజెపి పార్టీ మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ.

*శాయంపేట, మార్చి 2, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం వరంగల్ జిల్లా మామూనూర్ లో విమానాశ్రయం ఏర్పాటుకు అనుమతిస్తూ నిధులు మంజూరును హర్షిస్తూ ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎప్పుడు కట్టుబడి ఉంటుందని అన్నారు.వరంగల్ జిల్లాలోని మామునూరు లో ఎయిర్పోర్ట్ అభివృద్ధికి అనుమతులు ఇస్తూ 450 కోట్లు మంజూరు చేయడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని వర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఉపాధి కల్పన దొరుకుతుందని వ్యాపారాలు పెద్ద ఎత్తున జరుగుతాయని అన్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అధినేతగా దేశానికి ఏ ఏ రాష్ట్రాలకు ఏమేమి అవసరాలు ఉన్నాయో వాటిని గుర్తించి రాష్ట్రాలకు నిధులు కేటాయిస్తారని తెలంగాణ అభివృద్ధికి నరేంద్ర మోడీ ఎప్పుడు కట్టుబడి ఉన్నారని సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతోనే కేంద్ర ప్రభుత్వం ఉన్నదని మామునూరు విమానాశ్రయం మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, సీనియర్ నాయకులు భూతం తిరుపతి, కోమటి రాజశేఖర్, భూత అధ్యక్షులు కడారి చంద్రమోళి, కన్నెబోయిన రమేష్,మునుకుంట్ల చంద్రమోళి, పున్నం సాంబయ్య, బత్తుల రాజేష్,పైడిమల్ల సుధాకర్, ఎర్ర తిరుపతిరెడ్డి, కొంగరి సుధాకర్ పాల్గొన్నారు.



# యువత శక్తిని నిర్వీర్య పరుస్తున్న పాలకుల విధానాలు

### ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్



ములుగు, మార్చి 3, ప్రభాతవార్త : దేశ అభివృద్ధికి వెన్నెముక అయినా యువత శక్తిని పాలకుల విధానాలు నిర్వీర్య పరుస్తున్నాయని ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ అన్నారు. ఈరోజు అండర్ బ్రిడ్జి వద్ద గల ఓంకార్ భవన్,వరంగల్ లో ఏఐఎఫ్ డి వై రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి అధ్యక్షతన జరిగినది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వనం సుధాకర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచినప్పటికీ సుదీర్ఘంగా పరిపాలించిన కాంగ్రెస్ పాలన 10 సంవత్సరాల పరిపాలన చేసిన బిజెపి పాలన తమ స్వార్థ ప్రయోజనాల కోసం దేశాన్ని రాష్ట్రాలను పరిపాలిస్తూ దేశ రాష్ట్రాల అభివృద్ధికి వెన్నెముక అయిన యువత శక్తిని నిర్వీర్య పరిచే మతోన్మాద ఆర్థిక విదేశీ విష సంస్కృతి లాంటి అనేక విధా నాలను అవలంబిస్తున్నాయని ఆరోపించారు. యువత పూర్తిగా ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న మద్యపానం ధూమపానాలతో పాటు అంతర్గతంగా బలపడుతున్న డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడే విధంగా నేటి పాలకుల విధానాలలో స్పష్టం కానోస్తుందని ఆరోపించారు. పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే ప్రభుత్వాలు యువజన రంగాల అభివృద్ధిలో ఎలాంటి సమగ్రమైన విధానాన్ని రూపొందిస్తలేదని నేటి యువత ప్రభుత్వాల తప్పుడు విధానాలపై బలమైన యువజన ఉద్యమ నిర్మాణంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాల పేరుతో బిజెపి ప్రభుత్వం లక్ష ఉద్యోగాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసాలు చేసినప్పటికీ వారి మోసాలకు ప్రత్యామ్నాయంగా నేను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగ సమస్య యువజన సమస్య పరిష్కరిస్తాదని అధికారంలో తీసుకొస్తే గత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ పాలన ఉందని దీనివలన యువజన అభివృద్ధికి ఎలాంటి ఉపకారం లేదని అన్నారు. ఉద్యోగాల భర్తీ,నిరుద్యోగ భృతి, గ్రామీణ నిరుద్యోగులకు సాగుభూమి పంపిణీ, ఉపాధి అవకాశాల కోసం ఏఐఎఫ్ డివై భవిష్యత్తు కార్యచరణను ఈ సమావేశం ప్రకటించిందని తెలియజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిరుద్యోగ,యువజన వ్యతిరేకంగా విధానాలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల ముందు నిరసన తెలిపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలు ఇవ్వాలని సమావేశం తీర్మానించినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర నాయకులు మంద రవి నీల రవీందర్ డి. మధుసూదన్ జక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వలసెల్లిపోయింది ఊరు... నేడు వల్లకాడయ్యింది సూడు...









**మర్రిగూడ,2మార్చి,ప్రభాతవార్త:**

మునుగోడు నియోజకవర్గం,మర్రిగూడ మండలం శివన్నగూడ(చర్లగూడ) ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో భాగంగా నర్సిరెడ్డిగూడెం గ్రామస్తులు వలస వెళ్లిపోయారు. ఊరు ఊరందతా దిక్కు తోచనివిదంగా కంట నీరు పెట్టి తమ ఇంటి సామాన్లను పొరుగూర్లకు తరలించారు. తాత ముత్తాతలు సంపాదించిన ఆస్తులు ప్రాజెక్టు నిర్మాణంలో కను మరుగవు తండటంతో విలపిస్తూ వెళ్లిపోయారు. దీంతో ఊరు ఊరంతా ఖాళీ కావడంతో వల్లకాడులా తలపిస్తూ నిర్మానుష్య మైంది. నర్సిరెడ్డి గ్రామం పూర్తి స్థాయిలో నష్ట పరిహారం ,ప్లాట్లు ఇప్పించాలంటూ పలుమార్లు అధికారులను, ప్రభుత్వాన్ని అడ్డుకున్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల తమ ఆశలు అడియాశలు అయ్యాయంటూ కన్నీరు అయ్యారు. నర్సిరెడ్డి గూడెం గ్రామంలో మొత్తం 760మంది జనాబా ఉండగా, 360మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో భాగంగా డిఎల్ఐఎస్ 151 కాదా, ఆర్అండ్ ఆర్‌కు చెందిన 289 కుటుంబాలు ఉన్నాయి. 18 సంవత్సరాలు పైబడి ఉన్న మరో 38మందికి ప్లాట్లు రాలేదు. కొంత అసైన్మెంట్ భూములకు కూడా ప్రభుత్వాలు నష్టపరిహారం అందించక పోగా, ఇప్పటివరకు ఎదురు చూశారు. తమ గ్రామంలోని భూములు ,మూగ జీవాలు, పచ్చదన పొలాలు, చెట్లు చెర్లగూడ ప్రాజెక్టు కాలగర్భంలో కలుస్తున్నందున తమ బ్రతుకు దెరువు కోసమో ఊరు ఊరంతా వలస వెళ్లి పోడంతో బ్రతుకు చిధ్రమైంది. చేతి వృత్తిదారులకు పని కరువైంది. గ్రామంలో కల్లుగీత కార్మికులు 90మంది చెందిన 1200 తాడి చెట్లు కాలగర్భంలో కలిసిపోయాయి. 200పశువులు, 70మేకలు, 400కోళ్లు, ఇంటిముందు కాపలా ఉన్న కుక్కలు సైతం విడిచి పోవడంతో ప్రతి ఒక్కరూ కన్నీటి పర్యంతమయ్యారు. వందలకు పైగా కొబ్బరి, నిమ్మ, జామ, మామిడి చెట్లు విడిచి పెట్టలేక వెనుదిరిగి విలపించారు. తాత ముత్తాతలు తరతరాలుబడి సంపా దించిన ఆస్తులను విడిచి ,ఇరుగు పొరుగవారిని వదులుకోలేక ఒకరినొకరు ఆలింగనం చేసుకొని కన్నీరుమున్నీరు అయ్యారు. గ్రామంలో ఉన్న అంగన్వాడీ భవనం, ప్రభుత్వ పాఠశాల మూతపడింది. తమ పిల్లల భవిష్యత్తు కూడా ఆలాపనగా మిగలడంతో దిక్కుతోచని పక్షులవలె గుట్టకొకరూ, పుట్టకొకరు లెక్కన పక్క గ్రామాలకు వలస వెళ్లారు. నిర్వాసితుల కుటుంబాలకు ప్రతి ఒక్కరికీ 10లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించి ఇవ్వాలని నర్సిరెడ్డిగూడ గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. చదవుకున్న నిరుద్యోగికి ఉద్యోగం లేదా ఉపాధి కల్పించి ఆదు కోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తమకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వం తరుపున పూర్తిస్థాయిలో న్యాయం చేకూర్చే విదంగా సహకారం అందించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డిని నర్సిరెడ్డిగూడ గ్రామస్తులు కోరుతున్నారు.

## మాదిగ అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మార్పిఎస్ నాయకులు

**మునుగోడు,2మార్చి,ప్రభాతవార్త:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రతి సంవత్సరం మార్చి 1వ తేదీన ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా పాటిస్తూ ,ఇందులో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పిఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో మాది అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ ముండల మాజీ అధ్యక్షులు పందుల సంపత్ మాట్లాడుతూ అమరుల త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదని, పోరాట స్పూర్తిని విడువదని, అమరులు చిందించిన నెత్తుచుక్కల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధించామని ,గుర్రాల పరమేష్, మాజీ సర్పంచ్ పందుల నరసింహ, పందుల అశోక్, పందుల నరసింహ, ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్, దుబ్బ విజయభాస్కర్, ఎమ్మార్పిఎస్ మండల నాయకులు పోలె వెంకటేశం, బోయపర్తి యాదయ్య, దుబ్బ రవి, పందుల రాజేష్, ఏర్పుల క్రాంతి కుమార్, జీడిమడ్ల సునీల్ సులేమాన్, పందుల వెంకన్న, దుబ్బ ప్రభాకర్, దుబ్బ అనిల్, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మిర్చి పంటను మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా



ములుగు, మార్చి 2, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ములుగు మండలంలోని కాసిన్దేవ్పేట దేవీపట్నం ఆయా గ్రామాల్లో మీ ఎండుమిర్చి కల్లాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పిఎండి అంజాద్ భాషా పాల్గొని మాట్లాడుతూ ములుగు జిల్లాలోని సుమారు 25 వేల ఎకరాలలో మిర్చి పంట సాగు అవుతుందన్నారు. మిర్చి పంట ఎకరానికి సాగు చేయడానికి సుమారు రెండు లక్షల పెట్టుబడి అవుతుంది అన్నారు. మిర్చి పంటకు అనేక తెగులు సోకి పెట్టుబడి రాక గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు. కావున కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్ర లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం మిర్చి పంటకు పెంటాకు 25 వేలు ధర చొప్పున కొనుగోలు చేసి రైతాంగమును ఆదుకోవాలని డిమాండ్ చేసినారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా రైతాంగమును సమీకరించి ఆందోళన పోరాటాలను కుదురుతం చేస్తామని ప్రభుత్వం హెచ్చరించారు. రైతు సంఘం బృందంలో రైతు నాయకులు తోట భాస్కర్ తోట నరసింహారావు. గొర్రెకుంట శ్రీకాంత్ కట్ల నరేష్. ప్రభాకర్ మహేందర్ మల్లేష్ మొండయ్య చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్‌తో శారీరక దృఢత్వం పెంపొందుతుంది

### సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్



**ములుగు, మార్చి 2, ప్రభాతవార్త :** సైక్లింగ్ తో శారీరక దృఢత్వం పెంపొందుతుందని సైక్లింగ్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. కాగా, ఈ పోటీలకు సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుబాదం ప్రవీణ్ ముఖ్యతిథిగా హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బాదం ప్రవీణ్ మాట్లాడారు. హైదరాబాద్ లో సైక్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయని తెలిపారు. అందులో భాగంగా ఆదివారం ములుగులో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. జిల్లా నుంచి మొత్తం 50 మంది క్రీడాకారులు ఈ పోటిల్లో పాల్గొన్నారని, అందులో రాష్ట్ర స్థాయి పోటీలకు 24 మంది క్రీడాకారులను ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటిల్లో పాల్గొనే క్రీడాకారులు ఎవరైనా ములుగు జిల్లా కు అవార్డు తీసుకొస్తే వారికి తన సొంత డబ్బులతో సైక్లి గ్ పోటీలో పాల్గొనే సైకిల్ బహుమతి గా ఇస్తానని బాదం ప్రవీణ్ అన్నారు. ఈ అవకాశంను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# మృతుడి కుటుంబానికి జీవనజ్యోతి సహకార సంఘం ఆర్థిక భరోసా..!

శాయంపేట, మార్చి 2, (ప్రభాతవార్త):

శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన నక్క ప్రశాంత్ గత కొంత కాలం ముందు, ఆత్మకూర్ మండలం గుండెప్పాడ్ గ్రామం సెల్ టవర్ వద్ద ద్విచక్ర వాహనం డివైడర్ ని ఢీకొని ప్రమాదవశాత్తు ప్రశాంత్



అక్కడికక్కడే మరణించడం జరిగింది. మృతుడు ప్రశాంత్ జీవన జ్యోతి పరస్పర సహకార సంఘ సభ్యుడు కావడం తో సంఘ సభ్యులు కలిసి మృతుడి కుటుంబానికి ఆసరాగా 42వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ జీవనజ్యోతి పరస్పర సహాయ సహకార సంఘం, ఇతర సహాయక సహకార సంఘాలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జీవనజ్యోతి సహాయ సహకార సంఘ అధ్యక్షులు బుర్రి మహేందర్, ఉపాధ్యక్షులు గజ్జి మహేందర్, ప్రధాన కార్యదర్శి గజ్జి సురేందర్, కార్యదర్శి గజ్జి రమేష్, కోశాధికారి గుమ్మడి రమేష్, సంఘ సభ్యులు గజ్జి సమ్మయ్య, గజ్జి శ్రీను, తుడుం భాస్కర్, గజ్జి రాజు (డిష్) అర్షం కిషన్, పోతుగంటి రమేష్, కత్తి మల్లయ్య,నగేష్ పాల్గొన్నారు.

## ప్రొసీడింగ్స్ ఒక చోట పనులు మరోచోట

**కాసుల కక్కుర్తి తో ఏఈ చామత్కారం ఆ?**

**పనులు పెట్టిన కాలానిలో వసూళ్ల దాందా.**

హసన్ పర్తి, మార్చి 02,(ప్రభాతవార్త):

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి లో చేపట్టిన సి సి రోడ్స్ పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయని, సంబంధిత ఏఈ, కార్పొరేటర్, కాంట్రాక్టర్ లు కుమ్మక్కై, పనులు సాంక్షన్ అయినా ప్రదేశం లో కాకుండా,ఎవరు డబ్బులు ఇస్తే వారి కాలానిలో పనులు చేపడుతున్నారని తీవ్రమైన ఆరోపణలు వెలువేతుతున్నాయి. పనులు సాంక్షన్ అయినా ప్రదేశంలో ఏదో ఒక్క కారణం చెప్పి కాలనీ వాసులను, ఒప్పించి, అక్కడి పనులను, కాసులు ఇచ్చినా కాలనీ లోనికి మార్చి పనులు చేస్తున్నారని డివిజన్ ప్రజలు బహిర్గతంగానే చర్చించుకుంటున్నారు. శనివారం స్థానిక సినిమా హాల్ సమీపంలో రెండు గల్లీలో కంకర కుప్పలు,పోయాల్సి ఉండగా, అందుకు సంబంధిత పనులు మొదలై నాయి. కాసులు ముట్టిన గల్లీలో పూర్తి స్థాయి లో కంకర కుప్పలు పోయగా, కాసులు ముట్టని గల్లీలో రెండు కంకర కుప్పలు పోసి వదిలేశారు. దింతో భయభ్రాతులకు గురైన కాలానివాసులు సంబందిత ఏఈ కి ఎన్ని సార్లు ఫోన్ చేసిన ఫోన్ ఎత్తకపోవడంతో సూపర్ వైజార్ తో కాలానివాసులు మాట్లాడితే, నేను ఏఈ సార్ తో మాట్లాడి చెప్తుతానని ఫోన్ పెట్టేశాడు. అనంతరం కాలానివాసులు డివిజన్ కార్పొరేటర్ తో మాట్లాడితే,నేను ఓ ఫంక్షన్ లో ఉన్నాను, సంబందిత కాట్రాక్టర్ తో మాట్లాడి చెప్తుతాను అని ఫోన్ పెట్టేసినట్లు కాలానివాసులు ఆవేదనను వ్యక్తం చేశారు. దింతో మనస్థాపానికి గురైనా కాలానివాసులు ఎంతో కొంత అప్పుచెప్పుటకు సిద్దమైనట్లు వారు పేర్కొన్నట్లు తెలిపారు. ఇంత జరుగుతున్న వర్ధన్నపేట ఎమ్ ఎల్ ఏ కె. ఆర్. నాగరాజు పట్టించుకోకపోవడం బాధాకరమణి కాలాని వాసులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇ ప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సదరు ఏఈ, కాంట్రాక్టర్ లపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుకొంటున్నారు.





# మృతుడి కుటుంబానికి మార్నేని పరామర్శ

ఐనవోలు, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన బరిగెల ఏలియా అనారోగ్యంతో మృతి



చెం దారు.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అ పెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఆదివారం సంఘటన స్థలానికి చేరుకుని మృతుడి పార్థివ దేహానికి నివాళులర్పించారు.మృ తుడి కుటుంబ సభ్యులను పరా మర్శించి ఓదార్చారు.ఈ పరమ ర్శలో వారి వెంట మండల నాయ కులు మునిగల సమ్మయ్య, రహీం పాషా,బా బు, మరుపట్ల దేవదాస్, బరిగల భాస్కర్,నరేష్, డబ్బా శ్రీను ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ...

**తహరాపూర్ మాజీ సర్పంచ్ రేణుకుంట్ల సదయ్య.**

శాయంపేట, మార్చి 2, (ప్రభాతవార్త):



శాయంపేట మండలం తహరాపూర్ గ్రామానికి చెందిన గోనెల రాజు కుమార్తె ఖిహర్షితఖి కర్ణ వేద కార్యక్రమానికి హాజరై చిన్నారిని దీవించిన తహరాపూర్ మాజీ సర్పంచ్ రేణుకుంట్ల సదయ్య. వీరితోపాటు బిఆర్ఎస్ యువజన నాయకులు కొమ్ముల నాని, మామూనూరి రాజయ్య, కుక్కల రామ్మూర్తి, గోనెల నాగరాజు పాల్గొన్నారు.

## మహిళాపీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 (ప్రభాతవార్త :

యూనివర్సిటీ మహిళా పీజీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కాకతీయ యూనివర్సిటీ సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితారెడ్డి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా సాధికారత అంటే మహిళలు తమ ఆలోచనల్ని ఆచరణలో పెట్టగలగడం అని లింగ సమానత్వం సాధించినప్పుడే మెరుగైన సమాజం ఆవిష్కరించబడుతుందని, మహిళలు ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగాలని వ్యక్తిగతంగా సాధించలేనిదంటూ ఏదీ లేదని విద్యార్థినిలను చైతన్య పరిచారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.మధుశ్రీ మాట్లాడుతూ మహిళా సాధికారత అంటే ఒక మహిళా తన జీవితంలో ఎంచుకున్న రంగంలో, చదువులో కానీ కుటుంబంలోగానీ క్రియాశీలక అంశాల్లో తనంతట తాను నిర్ణయం తీసుకోగల స్థాయికి ఎదగడం అని అన్నారు. మహిళాదినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన సాంస్కృతిక వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే.భాగ్యలక్ష్మీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే.కవిత, డాక్టర్ ఏ.రవీందర్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ వి.నాగరాజు డాక్టర్ జి.కవిత, డాక్టర్ గుగులోత్ కవిత డాక్టర్ రామ్మోహన్, అన్నపూర్ణ, డాక్టర్ ప్రీతి, ఆర్. రాజేంద్రప్రసాద్, రజినికుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ సుజాత, డాక్టర్ సంధ్య, డాక్టర్ వి కుమారస్వామి, బోధ నేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# లక్కాకుల విశాలకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 (ప్రభాతవార్త :

వరంగల్ నగరానికి చెందిన బాటనీ అధ్యాపకురాలు లక్కాకుల విశాలకు కేంబ్రిడ్జి డిజిటల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందించినట్లు తెలిపారు.



శనివారం న్యూఢిల్లీ మయూర్ విహార్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు విశాలకు గౌరవ డాక్టరేట్ ప్రతిని అందించారు. విశాల గత 12సంవత్సరాలుగా పలు గురుకుల జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకురాలుగా బాటనీ బోధించారు. విశాల వరల్డ్ వైడ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషనల్ ఆర్గనైసింగ్ సెక్రటరీగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా సేవలను గుర్తించిన కేంబ్రిడ్జి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. సంస్థ చైర్మన్ డాక్టర్ రామానుజ స్వామి, అధ్యాపకులు, సంస్థ ప్రతినిధులు, బంధువులు, శ్రేయోభిలాషులు విశాలకు శుభాకాంక్షలు తెలియచేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గంగారం

మార్చి02(ప్రభాతవా ర్త

మండల కేంద్రంలో ని కోమట్లగూడెం జడ్ పిఎస్ఎస్, 2011, 2012, విద్యాసంవత్సరం కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కు 13 సంవత్సరాల తరువాత కోమట్లగూడెం జడ్ పి ఎస్ ఎస్, లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మొదటగా పాఠశాల హెచ్ ఎమ్ నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరుగా తన



బాల్య విద్యాభ్యాసం ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం తమ తమ వ్యక్తిగత బాల్య దశలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా సభ వేదిక పై తమ తమ మనోభావాలను బాల్యం లో చదువుకున్న పాఠశాల తీపి గుర్తులను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు అనంతరం తమకు విద్య బోధనలు నేర్పిన గురువులకు జ్ఞాపికగా మెమెంటో సాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అనతరావు ,కోటి,సుధాకర్, దానియెల్ పాల్,విద్యార్థులు ,రవీందర్ ,ప్రవీణ్ ,మనోజ్, రాగ వీర్, శశి, వివేక్, విజయ్, ప్రవాద్, సంతోష్ అపర్ణ,ప్రవళిక,రవీనా, శిరీష,మానస, శ్రావణి,సమత,పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి సాయం

కేసముద్రం, మార్చి 2, (ప్రభాతవార్త

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధనసరి గ్రామానికి చెందిన దైద వెంకటయ్య ఇటీవల మృతి చెందగా ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్‌లు పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బియ్యంతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను మృతుడి కుటుంబానికి సాయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో అశోక్, కిరణ్, కళాధర్, ప్రశాంత్, సురేష్, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, మునేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా గ్రంథాలయానికి విరాళం

*భీమదేవరపల్లి మార్చి 2 ప్రభాతవార్త:*
ముల్కనూర్ ప్రజా గ్రంథాలయ అభివృద్ధికి విరాళం అందజేశారు. ఆదివారం రోజున ముల్కనూర్ ప్రజా గ్రంథాలయ లో మండల పరిధిలోని



నిరుద్యోగ విద్యార్థులకు ప్రభుత్వఉద్యోగాలు సాధించడానికి దోహద పడుతున్నందున ముల్కనూర్ వాస్తవ్యుడు సాఫ్ట్వేర్ కాసగోని శ్రీధర్ గ్రంథాలయ అభివృద్ధికి, నిరుద్యోగులకు పుస్తకాల పంపిణీ కోసం పదివేల రూపాయలు గ్రంథాలయ కార్యదర్శి గొల్లపల్లి లక్ష్మయ్యకు అందజేశారు. అనంతరం గ్రంథాలయ కార్యదర్శి లక్ష్మయ్య సహాయ కార్యదర్శి డాక్టర్ యదులాపురం తిరుపతి, విద్యార్థులు విరాళాధాత అయినా కాసగోని శ్రీధర్ ను శాలువాతో సత్కరించి మెమొంటో అందేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయసిబ్బంది గ్రంథాలయ పాఠకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర యూత్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

*భీమదేవరపల్లి మార్చి 2 ప్రభాతవార్త:*
మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యూత్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు యూత్ కార్యకర్తలు ఘనంగా



నిర్వహించారు. ఆదివారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ యూత్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి జన్మదిన కార్యక్రమానికి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ యాదవ్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్జల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల చింటూ బొల్లంపల్లి రాజు అరవింద్ గౌడ్ దిలీప్ డీజే రాజు గొల్లపల్లి ర ంజిత్ చిట్కూరు నితిన్ నిఖిల్ మహేష్ సందీప్ వేణు, స్వామి తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై శ్రీపాదరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీపాదరావుకు నివాళులు అర్పించిన వారిలో అదనపు డీసీపీ రవితో పాటు ఏసీపీ లు, ఆర్.ఐలు, ఇన్స్ స్పెక్టర్లు ఆర్.ఎస్.ఐ, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రామప్పలో పర్యాటకుల సందడి

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*
మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది.



ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పాఠశాల విద్యార్థులు, పర్యాటకులు తరలివచ్చి రామప్ప రామలింగేశ్వరస్వామి కి పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందించగా, టూరిజం గైడ్లు ఆలయ విశిష్టత, చరిత్ర, శిల్పకళా నైపుణ్యం గురించి పర్యాటకులకు వివరించారు. అనంతరం రామప్ప సరస్సు కట్టకు చేరుకొని ప్రకృతి అందాలను తిలకించారు.

## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకలు

*వరంగల్ కలెక్టరేట్ మార్చి 2 ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ



స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆదివారం జయంతి వేడుకలు చేపట్టగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*రఘునాథపల్లి, మార్చి2 ప్రభాతవార్త :*
రఘునాథపల్లి మండలకేంద్రంలోని జడ్పిఎస్ఎస్ పాఠశాలలో 1995-96 ఎస్ఎస్సీ పూర్తి చేసుకున్న 80మంది పూర్వ విద్యార్థిని విద్యార్థులు కలుసుకొని ఆలింగం చేసుకొని గత స్మృతులు నెమరవేసుకున్నారు. వారికి విద్యనేర్పిన గురువులు హనుమంతరావు, ఉమామహేశ్వర్, వాసుదేవరావు, బలరాం, కృష్ణారావు శాలువాలు కప్పి పూలదండలు వేసి సరస్వతి దేవి చిత్రపటాలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. విద్యార్థిని విద్యార్థుల అనుభవాలు జీవితంలో సాధించిన విజయాలు చర్చించుకుని తాము చదువుకున్న బడికి రికార్డులు భద్రపరచుకొనుటకు ఒక బీరువా పాఠశాలకు అందచేశారు. సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు తాము చదివిన పాఠశాల పరిసరాలు తరగతి గదులను చూస్తూ తమ బాల్యంలోని గత స్మృతులను గుర్తుచేసుకున్నారు. ప్రోగ్రాం విజయవంతం చేయడానికి కృషిచేసిన జేరిపోతుల సుధాకర్, మోర్తాల ప్రశాంత్, కత్తి విజయ్కుమార్, తాళ్లపల్లి కవిత, మహమ్మద్ మహబూబీ, సామిశెట్టి శైలజ, లింగంపల్లి ఇన్నమ్మ తదితరులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొలుపుల మల్లేష్, ఖమ్మంపల్లి ఐలయ్య, మంతెన సంతోష్, లింగంపల్లి ప్రభాకర్, పసునూరి చంద్రయ్య, అంబాలా యాదగిరి, బైరపాక శ్రీనివాస్, గందె గీతా రాణి, దామెర లావణ్య, మర్కాల ఉమరాని, పిండిప్రోలు స్వర్ణలత, శారద, సుల్తాన్ రాజ్, రమేష్, శీను, సత్యనారాయణ, వెంకట్ నారాయణ, ప్రసాద్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.






## మాజీ ఎమ్మెల్యే వన్నాల్లకు సతీ వియోగం!

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*
వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు గారి సతీమణి వన్నాల విజయలక్ష్మీ (70) కన్నుమూశారు. అనారోగ్యంతో హైదరాబాద్లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో గత కొంతకాలంగా చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం చనిపోయారు. వన్నాల శ్రీరాములువిజయలక్ష్మీ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. ;;

## ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలి

*బచ్చన్నపేట, మార్చి2 ప్రభాతవార్త :*
ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని సిపిఎం పార్టీజిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఆదివారం మండలం తమ్మడపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలోఎండిపోయిన వరి పంటలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కనకారెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం ఎప్పటికీ కరువు కాటకాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటారని, గత ఐదు ఆరు సంవత్సరాలుగా వర్షాలు సక్రమంగా పడక భూగర్భ జలాలు అడుగంటి



పోయాయని, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గతంలో అనేక సందర్భాలుగా బొమ్మకూరు, వెల్దండ, లద్నూర్ డ్యాంలను నింపి దేవాదుల కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలని బచ్చన్నపేట స్థానిక తహసిల్దార్కు వినతిపత్రాల ద్వారా తెలియజేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం మూలంగా మండలంలోని రైతాంగం బోరు బావిలలో నీరులేక ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడం వలన రైతులు వేసిన వరిపంటలు మొత్తం ఎండిపోయి రైతాంగం తీవ్రంగా నష్ట పోయారన్నారు. ప్రభుత్వం వెంటనే ఎండిపోయిన పంటలను పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా సర్వేచేయించి ఎకరానికి 50వేలచొప్పున రైతాంగానికి అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలుచేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, నాయకులు పొత్కనూరి కనకాచారి, కడుదుల సిద్దయ్య, జేరిపోతుల జగన్, కడకంచి బాలరాజు, గంధమల్ల కిష్టయ్య, కొలుగూరి శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు

## ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం.. కాపర్వైజరు చోరీ

*బచ్చన్నపేట, మార్చి2 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండలంలోని చిన్నరామచర్ల గ్రామంలో వ్యవసాయ పొలం వద్దగల విద్యుత్ట్రాన్స్ ఫార్మర్ పగలగొట్టి అందులోని కాపరు వైరును దొంగిలించారు. అసలే ఎండాకాలం కావడంతో నీరులేక పొలాలు ఎండిపోతుండగా ఇలా దొంగలు ట్రాన్స్ఫార్మర్ లోని కాపరువైరు దొంగిలించడం విచారకరం. కాగా, రాత్రి వేళలో పొలాల వద్ద అపరిచితులు కనిపిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని విద్యుత్ అధికారులు సూచిస్తున్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి

*పాలకుర్తి, మార్చి2 ప్రభాతవార్త :*
పాలకుర్తి మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఆదివారం



మండలంలోని గుడికుంట తండాకు చెందిన తాజామాజీ సర్పంచ్ బానోతు క్రాంతి మామ, బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు బానోతు యాకూబ్ నాయక్ తండ్రి బానోతు బాలునాయక్ స్వర్గస్తులు కాగా, విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టీఎస్‌జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ గాంధీనాయక్, పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ కారుపోతుల వేణు, ఎన్.ప్రభాకర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వీడి పంటపొలాలకు నీరందించాలి

*జనగామ టౌన్, మార్చి2 ప్రభాతవార్త :*
నిర్లక్ష్యం వీడి పంటపొలాలకు నీరందించి పంటలను కాపాడాలని మాజీ ఎంపీపీ మేకల కళింగరాజు డిమాండ్‌చేశారు. పంట పొలాలకు సాగునీరు లేక ఎండిన పంటపొలాలను బీఆర్ఎస్ నాయకులు జనగామ మండల మాజీ ఎంపీపీ మేకల కళింగరాజు ఆధ్వర్యంలో సందర్శించి పరిశీలించారు. ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని శామీర్‌పేట గ్రామంలో ఎండిన



పంటపొలాలను మాజీ ఎంపీపీ మేకల కళింగరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుల బృందంతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వీడి వెంటనే దేవాదుల నుంచి నీళ్లు విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మద్దెల సంతోష్‌కు డాక్టరేట్

*జనగామ, మార్చి2 ప్రభాతవార్త :*
సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సంతోష్ ముదిరాజ్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించారు. భారతదేశంలో ప్రభుత్వాలు విద్యాపై చేసే వ్యయం, ఆర్థికాభివృద్ధి మధ్య గల సంబంధం అనే అంశం మీద ప్రొ జాడి నరసింహారావు పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయ అర్థశాస్త్ర విభాగం మద్దెల సంతోష్ ముదిరాజ్‌కు డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టర్ మద్దెల సంతోష్ జనగామ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన వారు మద్దెల హరిచంద్రం మల్లమ్మ దంపతులకు మొదటి సంతానం పదవ తరగతి వరకు వెంకిర్యాల ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్ జనగామలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ స్థానిక ఏబీవీ డిగ్రీ కళాశాలలో పూర్తి చేశారు. పై చదువులు పిహెచ్‌డి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పూర్తిచేశారు. తెలంగాణ ఉద్యమంలో ఓయూ జెఏసిలో ప్రధానకార్యదర్శి గా క్రియాశీలక పాత్ర పోషించారు. అనేక కేసులు, జైలు జీవితం గడిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ,వివిధ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు సంతోష్‌ను అభినందించారు.






## మరిగడిలో ఎండిన పంటపొలాలు సందర్శించిన సీపీఐ నాయకులు

*జనగామ రూరల్, మార్చి2 ప్రభాతవార్త :*
సాగునీరు లేక ఎండిన పంటపొలాలను సీపీఐ నాయకులు సీపీఎం జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ ఆధ్వర్యంలో సందర్శించి



పరిశీలించారు. ఆదివారం జనగామ మండలం మరిగడి గ్రామంలో ఎండిన పంటపొలాలను సీపీఎం మండల కార్యదర్శి బోడనేందర్ ఆధ్వర్యంలో సీపీఐ నాయకుల బృందంతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వీడి వెంటనే దేవాదుల నుంచి నీళ్లు విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని, లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## బేజాడి బీరప్ప భారీ విరాళం

*బచ్చన్నపేట, మార్చి2 ప్రభాతవార్త :*
బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవానికి బెజాడి బీరప్ప భారీ విరాళం



అందచేశారు. బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో జరిగే కొలిచిన వారిపట్ల కొంగుబంగారం కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప కళ్యాణ మహోత్సవానికి బిజెపి నాయకులు బెజాడి బీరప్ప దేవుని కల్యాణ మహోత్సవానికి కానుకగా రూ.1,11,111 దేవాలయ కమిటీకి, కుల పెద్దలకు అందించారు. ఈ కార్యక్రమంలో కులపెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజయ్య జన్మదిన వేడుకలు

*రఘునాథపల్లి, మార్చి2 ప్రభాతవార్త :*
రఘునాథపల్లి మండల బీఅర్ఎస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలలో ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మూసిపట్ల విజయ్ పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడిదేటి శంకర్, మండల యూత్ ప్రెసిడెంట్ దుబ్బాక హరీష్ గౌడ్, నూనె ముంతల యాక స్వామి, బండి కుమార్, గాదె కుమార్, రాచర్ల అనిల్, పెద్దగోనిరాజు గౌడ్, ముక్క పరుశురాములు, గుండే జోసఫ్,రంజాన్, మార్కాలా మహేందర్‌రెడ్డి, పరశురాములు, గన్నోజుమధు, గన్నోజు బుచ్చియా చారి, సురేష్, రబ్బాని, మహేష్, రాము, రాజు, ఆంజనేయులు, నక్క శ్రీహరి, మున్సిపట్ల అరుణ్, మున్సిపట్ల రాజు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నార






## ఆడబిడ్డ పెళ్లికి అండగా పద్మశాలి సంఘం

*కమలాపూర్, ప్రభాత వార్త:*



కమలాపూర్ కు చెందిన చందనాల చిరంజీవి – కోమల దంపతుల కుమార్తె దీక్షిత వివాహానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచింది. ఆదివారం వివాహ వేడుకలకు హాజరైన పద్మశాలి కుల సంఘ పెద్దలు పోపా రాష్ట్ర అధ్యక్షులు సామంతుల శ్రీనివాస్ చేతుల మీదుగా పది వేల రూపాయల ఆర్థిక సాయం పెళ్లికూతురు తల్లిదండ్రులకు అందజేసి నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ కమిటి ప్రధాన కార్యదర్శి, జిల్లా మీడియా కో ఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేష్, పద్మశాలి సంఘం నాయకులు వావిలాల మురళి, వెల్ది కుమార్, ఆడెపు శ్రీకాంత్, పులికంటి ప్రభాకర్, కనుకుంట్ల శ్రీనివాస్, ఆడెపు సురేష్, కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో న్యాయం కోరుతున్న కానిపర్తి గ్రామస్తులు

*కమలాపూర్, ప్రభాత వార్త:*
కమలాపూర్ మండలంలోని కానిపర్తి గ్రామంలోని నివాసితులు ఇందిరమ్మ గృహాలకు లబ్ధిదారుల జాబితాలో అవకతవకలపై ఆరోపణలపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎంపిడివో గుండె బాబు పర్యవేక్షణలో తయారు చేసిన ఈ జాబితాలో పేద కుటుంబాలకు అర్హులు కాకుండా సంపన్న వ్యక్తుల పేర్లు ఉన్నాయని గ్రామస్తులు అంటున్నారు. ఎంపిడివో ఈ జాబితాను తిరిగి పరిశీలించాలని, ప్రభుత్వ పథకం యొక్క ప్రయోజనాలు, నిజమైన అవసరమైన ప్రజలకు చేరుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ నాయకులు, అధికారులు, పేదలకు ప్రయోజనా లను తిరస్కరించడంలో ధనవంతులకు అనుకూలంగా ఉన్నా రని ఆరోపిస్తున్నారు. అవకతవకలు ప్రభుత్వ పథకాలను న్యాయంగా, పారదర్శకంగాఅమలుచేయాలనిఅధికారులనుగ్రామస్తులు వేడుకుంటున్నారు.

### ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు...

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*
జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిల్ల శ్రీపాదరావు 88వ జయంతిని వేడుకలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మలుగూరి సదయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని శివాలయంలో శ్రీపాదరావు జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి పేద ప్రజలకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెం సారంగపాణి, మదన్ రావు, మాజీ ఐఎన్‌టియుసి నాయకులు లింగంపల్లి లింగారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాతకాల రమేష్, దొడ్డ నవీన్, పంజాల అజయ్ గౌడ్, రాజు, రమేష్, సుధాకర్, అనిల్, కమలాకర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల వాగ్ధానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-తెలంగాణ రైతు సంఘం**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్**

*నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త*

రాష్ట్రంలో రైతంగానికి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతున్నదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్‌లు అన్నారు. స్థానిక రామవరం, లక్నెపల్లిలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల రైతాంగంలో వ్యతిరేకత ప్రారంభమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదన్నారు. పంట రుణాలు అందరికీ పంపిణి చేయలేదు. రిజర్వు బ్యాంకు ఆదేశాల



ప్రకారం 18 శాతం ఇవ్వాల్సిన పంట రుణాలు పది శాతం మాత్రమే ఇస్తున్నారన్నారు. రైతులు వ్యవసాయ తరుణంలో ప్రైవేటు రుణాలపై ఆధారపడి అధిక వడ్డీలు చెల్లిస్తున్నారని, రుణ ప్రణాళికను ప్రకటించి బ్యాంకులు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలి. వానాకాలం రైతు భరోసాను ఎగవేసే ప్రయత్నం చేస్తున్నదని, రైతు భరోసాను అందరికి రాలేదని అన్నారు. ధరణిలోని లోపాలను పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కాలయాపనను నివారించి భూమాత సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ప్రకృతి వైపరిత్యాల పట్ల రాష్ట్రంలో ఏటా 6లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయన్నారు. మూసివేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను తెరవాలని అన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్, జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, జిల్లా కమిటీ సభ్యులు కట్కూరి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్కే అన్వర్, పిండిరాములు, అక్కపెల్లి సుధాకర్, కే.వీరాచారి, లింగాల మల్లయ్య, ఉంద్రాతి వెంకన్న, శివ తదితరులు పాల్గొన్నారు.




## ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

**-కమీషనర్ జోనా**

*నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త*

2020 సంవత్సరంలో వెయ్యి రూపాయలు చెల్లించి ఎల్ఆర్ఎస్ కొరకు రిజిష్టర్ చేసుకున్న ఫ్లాట్లు యజమానులకు అనుమతి లేఆవుట్లలోని ఖాళీ ఫ్లాట్లను రెగ్యులరైజ్ చేసుకొనుటకు తెలంగాణ ప్రభుత్వం 2025 సం.మార్చి 31 వరకు సదవకాశాన్ని కల్పించినట్లు కమీషనర్ జోనా తెలిపారు. అనుమతి లేని లే అవుట్లలో పది శాతం ఫ్లాట్లు రిజిస్ట్రేషన్ అయి మిగతా కానీ, వాటిని కూడా సబ్ రిజిష్టర్ వారి కార్యాలయము నందు రిజిస్ట్రేషన్‌తో పాటు ఎల్ఆర్ఎస్ రుసుము కూడా చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని, మార్చి 31వ తేది లోపల ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించే వారికి 25 శాతం రాయితీ కూడా ప్రకటించింది. కావున ఈ అవకాశం ప్రజలందరు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

## గ్రామ గ్రామాన ముదిరాజ్ యువతను చైతన్యపరచనమే మెపా లక్ష్యం

*చెన్నారావుపేట, మార్చి 2, ప్రభాతవార్త*



గ్రామ గ్రామాన ముదిరాజ్ యువతను చైతన్యపరచడమే మెపా లక్ష్యమని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని లింగగిరి గ్రామంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన పల్లె పల్లె మెపా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పల్లె పల్లెకు మెపాను విస్తరించి ముదిరాజ్‌లలో విద్య ఉద్యోగ సాధికారత గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని, రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామంలో ముదిరాజ్‌లను చైతన్య పరచడమే మెపా లక్ష్యమని అందులో భాగంగానే లింగగిరి గ్రామానికి రావడం జరిగిందని భవిష్యత్‌లో ప్రతి గ్రామాన్ని సందర్శిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి తాడెం వినయ్, స్థానిక లింగగిరి గ్రామ కుల పెద్ద మనిషి తాడెం రామచంద్రు, సాదబోయిన అశోక్, సొసైటి అధ్యక్షులు సాదబోయిన రాజు, సభ్యులు కుక్కల రామచంద్రు, దాసరి రాజు, దాసరి కట్టమల్లు, దాసరి నాగమల్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

*నెక్కొండ, మార్చి 2, ప్రభాతవార్త*

నెక్కొండ మండలం పత్తిపాక గ్రామానికి చెందిన లావుడియా సునీత–కీ.శే సోమ దంపతుల కుమార్తె నికిత–విక్రమ్‌ల వివాహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో పీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, పర్వతగిరి మాజీ జడ్పిటిసి సింగులాల్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, ఆవుల శ్రీనివాస్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, అశీలపాటి రాజు, బొల్లెబోయిన సురేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వదూవరులకు నేతల ఆశీర్వాదం

*దుగ్గొండి, మార్చి 2, ప్రభాతవార్త*



నూతన దంపతులను పలువురు నేతలు ఆశీర్వదించారు. జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్‌రావు–సావిత్రి దంపతుల కుమార్తె సాయిరసజ్ఞ అఖిల్ వివాహ వేడుకలు గిర్నిబావి జీబీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులు కార్యకర్తలు ఆశీర్వదించారు. అలాగే మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్‌తో పాటు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని దంపతులను ఆశీర్వది ంచారు. వీరితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో ఘనంగా వేడుకలు

*చెన్నారావుపేట, మార్చి 2, ప్రభాతవార్త*



చెన్నారావు పేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో అనువ్యల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సమావేశంలో విద్యార్థిని విద్యార్థులు ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే పట్టుదలతో లక్ష్యం పెట్టుకొని ముందుకెళ్లాలని, తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మితమవుతుందన్నారు. స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా వ్యక్తిత్వ వికాస నైపుణ్యం సంబంధించిన విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, సదాకర్, రవి, మహేందర్, సూరిబాబు, మౌలాల్, నల్లతీగల యాకయ్య, రాము, అర్జున్, షరీఫ్, రాజేందర్, సురేష్, సాయిబాబు, జగదీష్, యాకుబ్, శంకర్, అశోక్, రమేష్, మంజుల, పావని, రమ్య, మీనా తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు

*నెక్కొండ, మార్చి 2, ప్రభాతవార్త*

మండలంలోని దీక్షకుంట్ల గ్రామానికి చెందిన మెర్గు మల్లయ్య హైమావతి దంపతుల కుమార్తె నవ్యశ్రీ శ్రీకాంత్ వివాహానికి హాజరై నూతన వదూవరులను నర్సంపేట పీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి ఆశీర్వదించారు. ఆయనతో పాటు నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, పొలిశెట్టి భానుప్రకాష్, ఆవుల శ్రీనివాస్, మేర్గు విజయ్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, నెక్కొండ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, దీక్షకుంట్ల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మేర్గు కుమారస్వామి, పులి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి డీజీ స్కూల్‌లో వీడ్కోల వేడుకలు

*నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త*



పట్టణంలోని గీతాంజలి డిజీ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులు ఫేర్వెల్‌డే సెలబ్రేషన్స్ 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోల సమావేశం ఏర్పాటు చేసినట్లు గీతాంజలి డీసీ స్కూల్ ప్రిన్సిపాల్ కొత్తపల్లి ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గీతాంజలి డీజీ స్కూల్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చిన్ననాటి నుండి ఉన్నత లక్ష్యాలకు అనుగుణంగా కష్టపడాలన్నారు. పదిలో ఉత్తమ జీపీఏను సాధించి తమ ఉన్నత విద్యలో క్రమశిక్షణతో ముందుకు వెళ్లడం ద్వారా తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతాంజలి డీజీ స్కూల్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, విజయ, గీతాంజలి హైస్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, శివాని పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రాహుల్‌లు పాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ వారి అనుభవాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్కాలర్షిప్‌కు మోడల్ స్కూల్ విద్యార్థి

*చెన్నారావుపేట, మార్చి 2, ప్రభాతవార్త*



జాతీయ స్థాయి స్కాలర్షిప్ కు మండలం లోని అమీనాబాద్ గ్రామంలో గల మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న మాలోతు సాగర్ అనే విద్యార్థి నవంబర్‌లో జరిగిన జాతీయ స్థాయి స్కాలర్షిప్ పరీక్షలో పాల్గొని సత్తా చాటాడన్నారు. విద్యార్థికి ప్రతి యేటా రూ.12వేల చొప్పున ఉపకార వేతనం లభిస్తుందన్నారు. కాగా జాతీయ స్థాయిలో ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేసి విద్యార్థిని అభినందించారు. ఇలాగే మోడల్ పాఠశాల నుండి ఎంతో మంది ప్రతిభావంతులు ఉన్నారని అలాంటి వారందరిని ఎల్లప్పుడు ప్రోత్సహిస్తామన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన శ్రీపాదరావు

## శ్రీపాద రావు జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయం

## కాటారంలో ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు

*కాటారం, మార్చి 2, ప్రభాతవార్త*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిళ్ళ శ్రీపాద రావు 88వ జయంతి సందర్భంగా ఆదివారం కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చింతకాని క్రాస్ వద్ద శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాద రావు ఒకరని వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాద రావు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు. అలాంటి నాయకుని అకాల మరణం మంథని ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనను ముందుకు తీసుకువెళ్ళడానికి తన తనయుడు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ



రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడు లను తీసుకొస్తున్నారని అన్నారు. తండ్రి ఆశయ సాధనలో అన్నకు తోడుగా శ్రీను బాబు మంథని ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని తెలిపారు. శ్రీపాద రావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకి, ఉప ముఖ్యమంత్రి వర్యులకి మంత్రులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ పంతపని సమ్మయ్య కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి డైరెక్టర్లను కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 2 :*



సింగరేణిసంస్థ డైరెక్టర్(ఆపరేషన్) ఎల్‌వీ సూర్యనారాయణ, డైరెక్టర్(పీపీ) కొప్పుల వెంకటేశ్వర్లు ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కొత్తగూడెం కార్పోరేట్ ఆఫీసులో మణుగూరు ఏరియా ప్రాతినిధ్యసంఘం ఐఎన్‌టీయూసీ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎన్‌టీయూసీ నాయకులు త్యాగరాజన్, రీజియన్ జనరల్ సెక్రెటరీ అల్‌బర్ట్, ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు, బ్రాంచి సెక్రెటరీలు షాబుద్దీన్, సూరపాక రాములు, అబ్దుల్‌రవూఫ్, బుర్రా వెంకటేశ్వర్లు, బానోత్ కృష్ణ, రామారావు, రామకృష్ణ, గోపి, ప్రతాప్‌రెడ్డి, మల్లిఖార్జున్, అజిత్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిద్యాభ్యాసలో సహపంక్తి భోజనాలు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 2 :*

మణుగూరు మండలం సంతోష్‌నగర్ గ్రామంలోని శ్రీవిద్యాభ్యాస పాఠశాలలో ఆదివారం మాజీ శాసనసభాపతి దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతివేడుకలను ఆర్‌జీ-1 ఏరియా జీఎం లలిత్‌కుమార్, ప్రముఖ జనర్నలిస్టు అనిత దంపతుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు, సింగరేణి సేవాసమితి సభ్యులు ఎస్డీ నాసర్‌పాష, ఎ.మంగీలాల్, ఐన్‌టీయూసీ నాయకులు పుసులూరి రామారావు, పాఠశాల నిర్వాహకులు బి.జగన్మోహన్‌రెడ్డి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత వైభవంగా శ్రీవేంకటేశుని బ్రహ్మోత్సవాలు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 2 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని శ్రీఅభయాంజనేయ విష్యక్సేన సహిత శ్రీపద్మావతి ఆవడాళ్ సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి 10వ వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సుప్రభాతసేవ, సామూహిక లక్ష్మీకుంకుమార్చణ, శ్రీవిష్ణుసహస్రపారాయణం, స్వామివారికి ఎదుర్కోలు ఉత్సవం కార్యక్రమాలు అత్యంతవైభవంగా జరిపారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు.

# స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 2 - ప్రభాతవార్త:*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభకు వన్నె తెచ్చిన మాజీ స్పీకర్, స్వర్గీయ నేత దుద్దిళ్ళ శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆదివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వర్గీయ శ్రీపాద రావు న్యాయవాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారని, ఆయన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా సర్పంచ్ గా రెండు సార్లు ఎన్నికై తదుపరి మహాదేవపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికైయ్యారని చెప్పారు. 1984 ఎన్నికల్లో మొదటి సారి మంథని నుంచి శాసన సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి 3 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనట్లు తెలిపారు. 1994 లో ఓటమి పాలు అయినప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ ఎన్నో సేవలు అందించడం అలాగే 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారంకు తన అనుచర వర్గంతో వెళ్లి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలికి తీసుకెళ్లి కరుకు తుపాకీ తూటాలతో విగత జీవున్ని చేశారు. సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, డిఎం సివిల్ సప్లైస్ త్రినాధ్ బాబు , మైనింగ్ శాఖ అధికారి దినేష్ మరియు వివిధ శాఖల అధికారులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

# క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

*భూపాలపల్లి రూరల్, మార్చి 02, ప్రభాతవార్త:*



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 25వ వార్డు శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ఆదివారం రోజున స్థానిక స్కూల్ గ్రౌండ్ లో ఘనంగా క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది .ఈ క్రీడా పోటీలను ఏఐటీయూసీ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ, గంగాసారపు శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు 25 వ వార్డు ఇంచార్జ్ క్యాతరాజు సతీష్ ప్రారంభించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నటువంటి తరుణంలో మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయాలని వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని బయటపెట్టేందుకు సిపిఐ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.. ఈ క్రీడా పోటీల్లో సుమారు 200 మంది మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయడం జరిగింది అన్నారు.. సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పోరాటాలే కాకుండా ఇటువంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు.. ప్రతిరోజు ఏదో పనిలో ఉండే మహిళలు వారి ఉల్లాసం కొరకు ఈ పోటీలు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తాయన్నారు... ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆ రోజు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు... ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు.. శ్రీకాంత్, జోసెఫ్, పోషం, సీపీఐ నాయకులూ సింహాద్రి, కృష్ణ, తిరుపతి, రవి, రజిత, సంధ్య, చందన, స్వప్న, లావణ్య, వనిత, తోపాటు సిపిఐ నాయకులు పాల్గొన్నారు..

# సింగరేణి హైస్కూలులో సీబీఎస్ఈ సిలబస్ అమలుచేయాలి

## - సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్)కు టీబీజీకేఎస్ వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 2 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా హైస్కూలులో సీబీఎస్ఈ సిలబస్‌ను అమలుచేయాలని కోరుతూ తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం(టీబీజీకేఎస్) ఆద్వర్యంలో బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు ఆదివారం సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్) ఎల్‌వీ సూర్యనాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. పినపాక ఏజెన్సీ ప్రాంతంలో నడుస్తున్న మణుగూరు ఏరియా సింగరేణి హైస్కూలును పైలెట్‌ప్రాజెక్టుగా గుర్తించి సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. తొలుత ఇటీవల నూతనంగా డైరెక్టర్(ఆపరేషన్) ఎల్‌వీ సూర్యనాయణకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కేజీబివి విద్యార్థినిలకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**-విద్యాలయానికి 36ఫ్యాన్‌ల వితరణ**

*బయ్యారం,మార్చి2,ప్రభాతవార్త:*

డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాజకీయవేత్త డాక్టర్ వివేక్ సహకారంతో బయ్యారం మండలకేంద్రంలో ఉన్న కస్తుర్భా బాలికల పాఠశాల, ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ప్యాడ్‌లు, పెన్నులను అందజేశారు. డిఎస్ఎఫ్ఐ నాయకుడు గుగులోతు సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేక్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్నా తమ వంతు సహకారం చేస్తామన్నారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాలలో ఉన్న



సమస్యలపై త్వరలో జిల్లా కలెక్టర్‌ను కలసి సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు శాంతికుమార్, సాయికుమార్, శ్రీకాంత్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమానాయక్, సోమన్న, రంగన్న, కిసాన్ పరివార్ ఆయా మండలాల ఇంచార్జ్‌లు విష్ణునాయక్, శివవర్మ, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, శ్రీనివాస్, లక్ష్మణ్, బయ్యారం మండల డిఎస్ఎఫ్ఐ నేతలు దేవేందర్, వినయ్, చరణ్, తరుణ్, విష్ణు, పూర్ణేష్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## ఘనంగా మాజీ స్పకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

*మహబూబాబాద్ టౌన్,మార్చి2,ప్రభాతవార్త:*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను ఆదివారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి తిరుపతిరావు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన యెధుడు సర్వాయి పాపన్న

*మరిపెడ,మార్చి2,ప్రభాతవార్త:*

బ్రిటీష్ వారి మీద పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కిసాన్ పరివార్ సంస్థ సిఈవో డాక్టక్ వివేక్ అన్నారు. ఆదివారం మండలంలోని గుండెపూడి గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, లక్ష్మి నర్సింహ సీతారామచంద్రస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెల్లొడిమీద తిరుగబాటు చేసి దేశానికి స్వతంత్ర్యాన్ని సంపాదించి పెట్టిన ఎందరో స్వతంత్ర్య సమరయోధులకు చరిత్రలో స్థానం దక్కడం సంతోషించదగిన విషయం అన్నారు. బ్రిటీష్‌వారు మన దేశంపై కన్నెయడాని కంటే ముందే సామ్రాజ్యవాద కాంక్షతో దేశాన్ని, తెలంగాణ ప్రాంతాన్ని పట్టి పీడిస్తున్న మొగల్ పాలకుల అరాచకాలను, భూస్వాముల గుత్తాదిపత్యాన్ని ఎదిరించి తానే సొంతంగా రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్న దీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, భీమానాయక్, విష్ణు, శివవర్మ, సోమన్న, రవి, శంకర్, ప్రవీణ్, పాపిరెడ్డి, వెంకటరెడ్డి, మల్లారెడ్డి, బాబు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## పాత పెన్షన్ విధానాన్ని అమలుపరుచాలి

**-యుద్దబేరి సభకు వెళ్లిన మానుకోట ఉపాధ్యాయ సంఘం నాయకులు**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి2,ప్రభాతవార్త:*



సిపిఎస్, యుపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని టిఎస్పిపిఎస్ఈయు రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఎడిగి నరేష్‌లు కోరారు. పాతపెన్షన్ పునరుద్దరణపై హైద్రాబాద్‌లోని ధర్నాచౌక్‌లో ఏర్పాటు చేసిన యుద్ధబేరి ధర్నాకు మహబూబాబాద్ నుండి భారీసంఖ్యలో ఉపాధ్యాయులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఏప్రిల్ 1న బ్లాక్‌డేగా, మే 1న ఛలో డిల్లీ కార్యక్రమం చేపడుతామని, సెప్టెంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా లక్ష కలాల కవాతు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె మోబీన్ అహ్మద్, అవునూరి రవి, ప్రచార కార్యదర్శి శ్రీకాంత్‌నాయక్, జిల్లా అధ్యక్షులు నాగముణి, ప్రధాన కార్యదర్శి లక్ష్మికాంత్, రఫి, రవీందర్‌నాయక్, సింగు రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

*మహబూబాబాద్ టౌన్,మార్చి2,ప్రభాతవార్త:*

మాదిగ అమరవీరుల సందర్భంగా ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జినుక స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేదాసి మోహన్‌ల ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించామన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన వారికి ప్రత్యేకంగా నివాళులు అర్పించారు. వారి పోరాటం, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల చొరవతో ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. అన్ని మాదిగ పల్లెల్లో సంబురాలు జరుపుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కమిటీ జాతి అభివృద్ధి కోసం తీసుకునే నిర్ణయాలు అందరం పాటించాలని సూచించారు. పులి శ్రీను, సిహెచ్ రాధ, కుక్కల సుధారాణి, ఎల్లయ్య, బాలరాజు, ఉపేందర్, క్రాంతి, ప్రవీణ్, రాజు, భాస్కర్, లచ్చయ్య, నవీన్, వెంకటయ్య, సంధ్య, అరుణ, వీరభద్ర, పద్మ, ఎల్లమ్మ, పద్మ, నాగమణి పాల్గొన్నారు.



## ఏడిఎంఎస్‌పై అసత్య ప్రచారాలు చేయెద్దు

**-1500షోరూమ్‌లతో దూసుకపోతున్న సంస్థ**

**-మరిపెడ డిస్ట్రిబ్యూటర్ రహిమోద్దిన్**

*మరిపెడ,మార్చి2,ప్రభాతవార్త:*




ఏడిఎంఎస్ సంస్థపై కావాలని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి వారిని సహించేది లేదని ఏడిఎంఎస్ మరిపెడ డిస్ట్రిబ్యూటర్ రహీమోద్దిన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ కాలుష్యాన్ని నియంత్రిస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ దేవంలోనే 1500షోరూమ్‌లతో ఏడిఎంఎస్ సంస్థ మార్కెటింగ్ రంగంలో దూసుకెళ్తున్న తరుణంలో సంస్థ ఎదుగుదలను ఓర్వలేని ఇతర ఎలక్ట్రిక్ బైక్ కంపెనీలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారన్నారు. ఏడిఎంఎస్ ప్రభుత్వ ఆమోదిత సంస్థ అని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. సంస్థ సుమారు 500కోట్ల టర్నోవర్‌తో ఎలక్ట్రిక్ ఈబైక్‌ల రంగంలో దూసుకపోతుందన్నారు. 18రకాల లైసెన్స్‌లు ఉన్న ఏకైక కంపెనీ ఏడిఎంఎస్ అని ఎవరు అధైర్యపడొద్దని సూచించారు.

## ఘనంగా వీరభద్రస్వామి తెప్పోత్సవం

*కురవి,మార్చి2,ప్రభాతవార్త:*

భద్రకాళి సమేతవీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం రాత్రి తెప్పోత్సవ కార్యక్రమాన్ని కురవి పెద్దచెరువులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి, స్వామివారి ఉత్సవ మూర్తులను గ్రామ పురవీదుల గుండా ఊరేగింపుతో కేరళ కళాకారుల నృత్యాల నడుమ కురవి పెద్ద చెరువు వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి అందంగా అలంకరించిన హంసవాహనంలో ఉత్సవమూర్తులను ఏర్పాటు చేసి విహరింపజేస్తూ సాంబార్ మారే యాత్ర నిర్వహించారు. లైట్లు అన్ని ఆఫ్‌చేసి పెద్దఎత్తున పెల్చిన భాణాసంచా భక్తులను ఆకట్టుకుంది. అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ వేడుకలను వీక్షించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, పెనుగొండ రమేష్, విగ్నేష్, విజయ్, అభిలాష్, డి.విజయ్ తేజ శర్మ, వేద పండితులు బాలకృష్ణ, శ్రీకాంత్, ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, చిన్నం గణేష్, దొంగల జానార్ధన్, పలువురు ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

**-తెప్పొత్సహంలో పోలీసుల అత్యుత్సాహం:**

కురవి పెద్దచెరువు వద్ద నిర్వహించిన తెప్పొత్సవంలో డిఎస్పి, సిఐలు పర్యవేక్షించినప్పటికీ కొంతమంది పోలీసులు ఏపిఎస్‌పి బెటాలియన్ కానిస్టేబుల్ నరేష్, ట్రైనీ ఎస్సైల అత్యుత్సాహంతో భక్తులు, విలేఖరులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విలేఖరులు ప్రెస్‌కార్డు చూపించినప్పటికీ అనుమతించకపోవడంతో వారు అసహనం వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై టియుడబ్ల్యూజె హెచ్143 కురవి మండల అధ్యక్షుడు పి.నాగేందర్ జిల్లా ఎస్పికి పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



# రాములోరి సేవలో చిన్నారి

*గూడూరు, మార్చి 2, ప్రభాతవార్త*

గోటి తలంబ్రాల సేవలో నేను కూడా...అంటూ ఓ చిన్నారి తన చిట్టిచిట్టి చేతులతో ధాన్యం ఒలుస్తోంది. ఈ సేవలో తానేమీ తక్కువకాదు అంటూ పెద్దవారితో సమానంగా తలంబ్రాల బియ్యం తయారికి తన చేతులు కలుపుతోంది. భద్రాచలం దివ్య క్షేత్రంలో శ్రీసీతారామచంద్రస్వాములవారి కళ్యాణోత్సవానికి ఉపయోగించే తలంబ్రాల బియ్యంలో గోటితో ఒలిచిన బియ్యానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. వివిధ ప్రాంతాల నుండి గోటితో ఒలిచిన బియ్యాన్ని భక్తులు కళ్యాణోత్సవానికి కొద్దిరోజుల ముందు భద్రాద్రికి చేరుస్తారు. వీటి కొరకు ధాన్యాన్ని ప్రత్యేకంగా పండిస్తారు కూడా. హిందూ ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో గూడూరు నుండి కూడా గత సంవత్సరం నుండి ఈ గోటి తలంబ్రాల బియ్యం స్వామివారికి సమర్పించే ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ధాన్యాన్ని తెప్పించి స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో వారం రోజులుగా గోటి తలంబ్రాల బియ్యాన్ని తయారు చేసే పనిలో మహిళా భక్తులు మునిగిపోయారు. అయితే వీరితో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉండే ఐదేళ్ల బత్తిని సాన్విక అనే బాలిక కూడా తన చిట్టి చేతులతో ధాన్యాన్ని ఒలిచి తన ఉడతాభక్తిని ప్రదర్శిస్తోంది. అందరితో పాటు రామనామ జపంతో రాములోరి సేవలో తరిస్తోంది.



# మళ్లీ ధ్వంసమైన జాతీయ రహదారి

## పట్టించుకోని ఎన్‌హెచ్ అధికారులు

*గూడూరు, మార్చి 2, ప్రభాతవార్త*

జాతీయ రహదారిపై ఒకచోట రోడ్డు ధ్వంసమై నెలల తరబడిగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని పరిస్థితి నెలకొని ఉంది. రహదారి నిర్మాణ సమయంలోనే కొంతమేర వదిలేసిన కాంట్రాక్టర్లు దానిని శాశ్వత ప్రాతిపదికన పూర్తి చేయకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని బొద్దుగొండ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై మనకు ఈ దుస్థితి కనిపిస్తుంది. ఐదేళ్ల క్రితం కంబాలపల్లి నుండి గూడూరు మీదుగా మంగళవారిపేట వరకు కొత్తగా జాతీయ రహదారి నిర్మాణం చేపట్టారు. కాగా బొద్దుగొండ-మల్లన్నగూడెం క్రాస్‌రోడ్డు మధ్యలోని సబ్‌స్టేషన్ సమీపంలో కొంతమేర రహదారి నిర్మాణం నిలిపివేసారు. దీని కారణంగా రెండువైపుల నుండి వేగంగా వచ్చే వాహనాలకు ఒక్కసారిగా అస్తవ్యస్తంగా ఉన్న ఈ రోడ్డు వద్ద బ్రేకులు వేయాల్సిన పరిస్థితి ఉండడంతో కొన్ని సందర్భాల్లో వాహనాలు అదుపుతప్పి ప్రమాదానికి గురైన సంఘటనలు కూడా ఉన్నాయి. మూడేళ్లపాటు ఈ ఇబ్బందులు కొనసాగగా గత సంవత్సరం పార్లమెంటు ఎన్నికల సమయంలో సిఎం రేవంత్‌రెడ్డి మహబూబాబాద్ పర్యటన నేపథ్యంలో గోతుల మయంగా ఉన్న రహదారి ప్రాంతాన్ని తాత్కాలిక మరమ్మతులతో కొంతమేర పునరుద్ధరించారు. ఆ తర్వాత కొద్దిరోజులకే రహదారి యదాతథస్థితికి చేరింది. ఈ మార్గంలో వాహనాల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల తాత్కాలిక పనుల కారణంగా ఇక్కడ రహదారి మళ్లీ ధ్వంసమైంది. ఎన్‌హెచ్ అధికారులు పట్టింపులేని ధోరణిపై ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు దుమ్మెత్తిపోస్తున్నారు. యేళ్ల తరబడిగా సమస్యను పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బొద్దుగొండవాసులు కూడా ఈ దుస్థితిపై దుయ్యబడుతున్నారు. హైపవర్ విద్యుత్‌లైన్ రోడ్డుకు అడ్డంగా ఉన్న కారణంగా వారి అనుమతి తీసుకోవాల్సి ఉందని, ఆ దిశగా పనులు జరుగుతున్నాయని మూడేళ్ల క్రితమే ఎన్‌హెచ్ అధికారులు చెప్పినప్పటికీ ఇప్పటి వరకు కూడా రోడ్డు దుస్థితిని పట్టించుకోకపోవడం విచారకరమని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా బొద్దుగొండ వద్ద జాతీయ రహదారి పనులు పూర్తి చేయించాలని, రహదారి మొత్తంలో ఈ ఒక్కచోట అడ్డంకిగా ఉన్న అసౌకర్యాన్ని తొలిగించాలని డిమాండ్ చేస్తున్నారు.



# అగ్నిప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

*గూడూరు, మార్చి 2, ప్రభాతవార్త*

విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన గూడూరుకు చెందిన మేర్గు భరత్‌ను మహబూబాబాద్



ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డిలు ఆదివారం పరామర్శించారు. గత నెల 26 రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో డెకరేషన్ సామాగ్రి, డిజె సౌండ్ సిస్టమ్‌కు చెందిన సామాగ్రి దగ్ధమైన విషయాన్ని స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం బాధితుడిని కలిసి పరామర్శించారు. అగ్నిప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# 4న డిపిఓ కార్యాలయం ముందు ధర్నా విజయవంతం చేయాలి

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

పంచాయతి కార్మికుల దశల వారి ఆందోళన పోరాటాలకు రాష్ట్ర కమిటి పిలుపు కార్యక్రమం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ఆదివారం పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జమ్మికుంట మండల కమిటి సమావేశం ఎండిగా రవీందర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. మార్చి 4వ తేదీన జిల్లా డిపిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, అలాగే మార్చి 6న నియోజకవర్గ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం జరిగిన జమ్మికుంట మండల కమిటి సమావేశంలో ఈ కార్యక్రమాల జయప్రదానికి కార్మికులందరు కలిసికట్టుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, చాలీచాలని వేతనాలతో రూ. 9500 కుటుంబాలు ఎలా పోషించుకుంటారని, ఇప్పటికైనా పంచాయతి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ. 26,000 నిర్ణయించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కేటగిరి వారిగా పనులు చేపించాలని, ప్రమాదవశాత్తూ డ్యూటీలో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ. 15 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం అందించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం అనేక సంవత్సరాల తరబడి పోరాడుతున్న ప్రభుత్వాలు మారుతున్నాయి తప్పితే పంచాయతీ కార్మికుల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు దశల వారి ఆందోళన పోరాటాలకు దిగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల ఉపాధ్యక్షులు గరిగంటి రవి, కోశాధికారి మ్యాకమల్ల రాము, దొడ్డె శ్రీనివాస్, లద్దునూరి సంపత్, అలీమా పరశురాములు మొగిలి, ఉమా, మానస, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.






# ఆస్తి పన్ను బకాయిలు వెంటనే చెల్లించాలి

## -- కమిషనర్ సమ్మయ్య



*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రజలు మున్సిపాలిటికి బకాయి పడ్డ ఆస్తి పన్ను వెంటనే చెల్లించి మున్సిపాలిటి అభివృద్ధికి తోడ్పడాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపాలిటీ రాష్ట్రంలోని 126 మున్సిపాలిటీల్లో ఆస్తిపన్ను వసూలులో హుజురాబాద్ మున్సిపల్ ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ఇప్పటి వరకు 2.30 కోట్ల రూపాయల ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగిందని, మరొక పది శాతం ఆస్తి పన్ను వసూలైతే రాష్ట్రంలోనే మన మున్సిపాలిటి ప్రథమ స్థానం పొందుతుందని అన్నారు. 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసిన మున్సిపాలిటికి ప్రభుత్వం 15వ ఫైనాన్స్ కింద సుమారు రెండు కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తుందని, వాటి సహాయంతో హుజురాబాద్ మున్సిపల్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోవచ్చని ఆయన తెలిపారు. మున్సిపల్ ఉద్యోగులు ఆస్తి పన్ను 100 శాతం వసూలు కోసం శ్రమ పడుతున్నారని, ప్రజలు కూడా సహకరించి తోడ్పడాలని ఆయన కోరారు.

# రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు సీనియర్ క్రీడాకారుల ఎంపిక

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ఈనెల 16 నుండి 18 వరకు హుజురాబాద్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ లో పాల్గొనే సీనియర్ క్రీడాకారులను ఆదివారం హాకీ క్లబ్ ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది. హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా నుండి 40 మంది క్రీడాకారులు ఎంపిక కోసం రాగ వారిలో 18 మందిని జిల్లా టీం కోసం జిల్లా హాకీ క్లబ్ కార్యదర్శి సర్దార్ సురేందేర్ సింగ్ ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హుజురాబాద్ క్లబ్ శాశ్వత అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్, హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కార్యదర్శి గణిశెట్టి ఉమా మహేశ్వర్, ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, సీనియర్ హాకీ క్రీడాకారులు గుడ్డెల్లల సమ్మయ్య, పిఈటి సాధుల శ్యాం, బొడిగె తిరుపతి, కోచ్ తిరునహరి శ్రీనివాస్, వినయ్, విక్రమ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట అవోపా నూతన అధ్యక్షుడిగా అకినపల్లి శ్రీనివాస్ ఎన్నిక

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణంలో ఆదివారం అవోపా సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు కెఆర్‌వి నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవోపా రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే రెండు సంవత్సరాలకు గాను నూతన అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో స్థానిక అవోపా నాయకుల, సభ్యుల అభిప్రాయం మేరకు ఆకినపెల్లి శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.



ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అకినపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రెండు సంవత్సరాలకు అధ్యక్షులుగా ఎన్నుకున్న అవోపా నాయకులకు, సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో అవోపా సంఘ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు గంజి స్వరాజ్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ నారాయణ, జోనల్ ట్రెజరర్ బచ్చు రమేష్, కరీంనగర్ జిల్లా అవోపా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర్ ప్రసాద్, జమ్మికుంట అవోపా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణకు నిలయం శాంతి వనం

## వంద రకాల చెట్లతో విరజిల్లుతున్న వనం

<u>నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త</u>

వృత్తి రిత్యా ఆయన ఓ ప్రైవేటు ఉపాధ్యాయుడు. కొన్ని సంవత్సరాలు నర్సంపేట పట్టణంలో ఏకశీల విద్యాసంస్థ పేరుతో ప్రైవేటు విద్యాసంస్థను నిర్వహించిన అతను ప్రకృతి పరిరక్షణ వైపు తన ఆలోచనను మొదలు పెట్టాడు. ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులతో మొక్కలు నాటించడం అడవుల పరిరక్షణ ప్రకృతి సమతౌల్యత అనే అంశాలపై విద్యార్థులకు జ్ఞానోదయం కల్పించేవాడు. ఇలా విద్యాసంస్థలను మునివేసిన అనంతరం ప్రకృతి ప్రేమకుడిగా పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం వందల సంఖ్యలో మొక్కలు నాటుతు విస్తృత ప్రచారం నిర్వహించే వాడు ఆయనే నర్సంపేట పట్టణానికి చెందిన గోకా రామస్వామి. ప్రకృతి పరిరక్షణకు ప్రేరణగా నిలువాలనే ఆశయంతో పట్టణ శివారు మల్లంపల్లి రూట్‌లో రెండు ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి రకరకాల మొక్కలు నాటడం మొదలుపెట్టి ఆ స్థలానికి శాంతి వనం అనే నామకరణం చేశాడు. 2000 సంవత్సరంలో ఆ శాంతి వనాన్ని నెలకొల్పిన నాటి నుండి గోక రామస్వామి రక రకాల మొక్కలు నాటడమే కాకుండా ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ప్రధాన రహదారులు పట్టణ వీది రోడ్లకు ఇరువైపుల ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. 25 సంవత్సరాలు ఎంతో కష్టపడి శాంతి వనాన్ని పెంచి పెద్ద చేశాడు. ఈ శాంతి వనంలో పలు రకాల పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు, పూలమొక్కలు నాటుతున్నారు. ముఖ్యంగా స్టార్ ఫ్రూట్స్, పనస, అపర పనాస, సపోట, వెలగ, ఉసిరి మొక్కలతో పాటు టేకు, మర్రి, వేప, గిరకతాడి చెట్లు, నిమ్మ తదితర మొక్కలతో పాటు అతి కరీదైన



మహాగని చెట్లను సైతం పెంచుతున్నాడు. ప్రస్తుతం ఈ శాంతి వనం పట్టణ ప్రజలను ఎంతో ఆకట్టుకుంటుంది. శాంతి వనంతో పాటు పలు రకాల పక్షులను, ఆవులను సైతం పెంచుతున్నాడు. శాంతి వనం పరిరక్షణ కోసం ఓ కుటుంబాన్ని సైతం శాంతివనంలో పెట్టి వారికి జీవనోపాది కల్పిస్తున్నాడు. శాంతి వనాన్ని చూడటానికి పోతే రకరకాల మొక్కలు, పక్షులతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని చూడవచ్చు. దీనికి తోడు పనికి రాని వస్తువులను తీసుకొని బేంచీలు, కుర్చీలు, ఊయలుగా చేసి తన పరిజ్ఞానాన్ని నిరూపించుకుంటున్నాడు. ప్రస్తుతం శాంతి వనంలో నాడు నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా పెరిగి ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తున్నాయి. వాతావరణ సమతౌల్యత కోసమే ప్రకృతి ప్రేమికుడిగా మారిన గోక రామస్వామి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. 25 సంవత్సరాల నుంచి ఆయన చేసిన సేవకు ప్రభుత్వం ప్రైవేటు సంస్థలు ఎన్నో అవార్డులను ప్రకటించాయి. ముఖ్యంగా గోకా రామస్వామి అనే పేరు వినగానే వనప్రేమి అవార్డు గ్రహిత గుర్తుకొస్తాడు. అదేవిధంగా లిమ్కా వరల్డ్, యునెస్కో నుంచి ఎన్నో అవార్డులు తీసుకొన్నాడు. జిల్లా కలెక్టర్ నుంచి మొదలుకొని రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులను అందుకున్నాడు. ప్రస్తుతం రామస్వామి శాంతివనంలో మొక్కలను రక్షించుకుంటూ వాతావరణ పరిరక్షణ కోసం ప్రచారం కొనసాగిస్తున్నాడు. ఆయన సేవలను గుర్తించిన యునెస్కో సంస్థ వారు ఆయనను పలు దేశాలకు ప్రకృతి పరిరక్షణపై ప్రసంగించేందుకు పంపించిన సందర్భాలు ఉన్నాయి. గల్లి నుంచి డిల్లీ దాకనే కాక ప్రపంచ దేశాల్లో సైతం రామస్వామి ప్రకృతి వైపరిత్యాల గురించి ప్రసంగాలు చేసేవాడు. అదేవిధంగా రామస్వామిలో మరో కోనం ఉంది. సబ్బు బిల్లా, అగ్గిపుల్లా, కుక్కపిల్ల కదేది కకు అనర్హం అంటూ తన



చేతితో సబ్బుబిల్లలు చాక్‌పీస్‌లపై దేశ ప్రధానులు, రాష్ట్ర ముఖ్యమంత్రులతో పాటు ప్రకృతిని పరిరక్షించే అంశాల గురించి బొమ్మలు గీస్తూ ఎంతో మందిని ఆకట్టుకుంటున్నాడు. ఎలాంటి స్వార్థ్యం లేకుండా సమాజ సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కల పెంపకాన్ని ప్రధానంగా ఎంచుకున్నాడు. శాంతివనం పరిరక్షణ కోసం ఎంతో ధనాన్ని సైతం ఖర్చు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. దీనికి తోడు జంతు పరిరక్షణ కోసం శాంతివనానికి ఎదురుగా మరో రెండు ఎకరాల స్థలాన్ని తీసుకొని ప్రస్తుతం అందులో గోశాల నిర్వాహణ కోసం ప్రయత్నాలు చేపడుతున్నాడు. ఇలా వృక్ష జంతు సంపదను పరిరక్షించడమే కాకుండా తెలుగు ఆచార సంప్రదాయాలను పరిరక్షించేలనే లక్ష్యంతో తన భార్య గోకా లీలవతి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ రోజు పట్టణంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఇలా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ముందుకు పోతున్న తరుణంలో తండ్రి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలనే లక్ష్యంతో ఆయన కుమారుడు గోక వినోద్‌బాబు వృత్తిరిత్య హైదరబాద్‌లో స్థిరపడినప్పటికి తల్లిదండ్రుల ఆశయాలను చిరస్మరణీయంగా ఉంచాలనే లక్ష్యంగో గోకా వినోద్ ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్టేడియంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నాడు. వినోద్‌బాబు తన తల్లి జ్ఞాపకార్థం ఈ ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రతి కార్యక్రమం సందర్భంగా గుర్తు చేసుకుంటారు. తల్లిదండ్రులను మించిన దైవం లేదంటూ వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు పోవాలనే లక్ష్యాన్ని ప్రతి కార్యక్రమం సందర్భంగా గుర్తు చేస్తుంటారు. ఏదేమైనప్పటికి గోకా రామస్వామి జీవకోటి మానవ మనుగడ సంక్షేమమే ధ్యేయంగా ప్రకృతి పరిరక్షణకు చేస్తున్న కృషిని పలువురు కొనియాడుతున్నారు.

**-వాతావరణ పరిరక్షనే ధ్యేయం...**
**-గోకా రామస్వామి**



రోజు రోజుకు కలుషితమవుతున్న వాతావరణాన్ని పరిరక్షిస్తూ జీవకోటి మానవ మనుగడను కాపాడేందుకే తాను ప్రతి సంవత్సరం మొక్కలు నాటుతున్నానని రామస్వామి తెలిపారు. సమాజంలో వాయుకాలుష్యం, నీటి కాలుష్యం ఇలా అనేక రకాల కాలుష్యాల వల్ల భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని ప్రతి ఒక్కరు ప్రతి సంవత్సరం కొన్ని మొక్కలు నాటితే అవి పెరిగి పెద్దవి అయి ప్రకృతిని కాపాడుతాయని దీంతో పశువులు జంతువులతో పాటు మానవ మనుగడ కూడా క్షేమంగా ఉంటుందని అందు కోసం ప్రతి ఒక్కరు వర్షాకాలంలో మొక్కలు నాటాలని సూచించారు.

# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ఇష్టారాజ్యం

## సింగరేణి అధికారులు అండతో

## పలు అక్రమాలు

## నిబంధనలకు విరుద్ధంగా విధులు

<u>కోల్ బెల్ట్, మార్చి 02, ప్రభాతవార్త</u>

భూపాలపల్లి ఏరియాలో సింగరేణి నిబంధనల విరుద్ధంగా ఓ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ అధికారుల అండదండలతో అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా గత ఐదేళ్లుగా ప్రవేట్ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ డ్రెస్ కోడ్ లేకుండా సింగరేణిలో విధులు నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. సింగరేణి సెక్యూరిటీ విభాగం చెందిన అధికారితో పాటు ఓసి త్రీ అధికారి వంత పాడుతూ అతనికి అనుకూలంగా వ్యవహరిస్తున్నందున ఆరు మాసాలకోసారి రొటేషన్ పద్ధతిలో విధులను మార్చాల్సి ఉండగా ఒకే చోట తిష్ట వేసి పనిచేయడం పలు విమర్శలకు తావిస్తున్నది. ఆర్ బి ఎస్ ప్రవేట్ సెక్యూరిటీ సంస్థలో గత ఐదేళ్ల క్రితం భూనిర్వాసితునిగా ప్రవేట్ సెక్యూరిటీ గార్డుగా విధుల్లోకి చేరిన సదరు ఉద్యోగి అప్పటినుండి ఇప్పటివరకు ఒకే చోట పనిచేయడం జరుగుతున్నది. భూపాలపల్లి ఏరియాలో 220 మంది ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్ లు ఉండగా వారందరికీ ఆరుమాసాలకోసారి విధులను మార్చడం ఆనవాయితీగా మారింది. కానీ సదరు ఉద్యోగి ని 5 ఏళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న అధికారులు మాత్రం అతనిని విధుల నుండి మార్చడం లేదు. ఇందులో పలు కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఓపెన్ కాస్ట్ పరిసర ప్రాంతాల్లో భూములు కోల్పోయిన భూనిర్వాసితుల భూములలో గల టేకు కలపను కొంతమంది దళారులు అక్రమ మార్గంలో రవాణా చేస్తుండగా సదరు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ సహకరిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఇందులో పై అధికారులకు సైతం కొంత ముట్ట చెబుతుండడంతో అతనిని స్థాన చలనం లేకుండా సహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. భూ నిర్వాసితులకు చెందిన భూమి కొలతల విషయంలో హెచ్చుతగ్గులు వస్తున్న క్రమంలో సర్వే అధికారులతో మాట్లాడి సరి చేస్తామంటూ నిర్వాసితుల నుండి డబ్బులు గుంజుతున్నాడనే ఆరోపణలు అనేకం వస్తున్నాయి. సింగరేణి అధికారుల అండదండలతో కుటుంబ సభ్యుల పేర్లతో అక్రమంగా రెండు చోట్ల ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు ఇటీవల వెలుగులోకి వచ్చింది. సదరు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ విషయములో అధికారులకు ఫిర్యాదు చేసిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కార్యాలయం నుండి వెళ్లగొడుతున్నట్లు తెలిసింది. ఈ విషయంలో కొంతమంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లు భూపాలపల్లి ఏరియా జిఎం దృష్టికి తీసుకుపోయినట్లు తెలిసింది.

# మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

<u>మహబూబాబాద్ బ్యూరో,మార్చి2,ప్రభాతవార్త:</u>

రాష్ట్ర మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతిని పురస్కరించుకొని ఆదివారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి, జిల్లా అధికారులు వేముల సురేష్, వీరన్న, శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, కృష్ణవేణి, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మదన్‌గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.



# కర్రలే విద్యుత్ స్తంభాలై

## విద్యుత్ స్తంభాలు వీధి దీపాలు లేని కాలనీ

## స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

## ములుగు జిల్లా కలెక్టర్ కు గ్రామస్తుల విజ్ఞప్తి

<u>వెంకటాపూర్, మార్చి 2, ప్రభాతవార్త :</u>



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత కరెంటు ఇచ్చి ప్రజలను ఆదుకుంటున్న నేపథ్యంలో వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామం రాజేశ్వరరావు పల్లెలో విద్యుత్ స్తంభాలు లేక వీధి దీపాలు వెలగాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. విధి లేని పరిస్థితుల్లో కాలనీవాసులే గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో కర్రలను ఏర్పాటు చేసి విద్యుత్ వైర్ అమర్చి వీధిలైట్లు ఏర్పాటు చేసుకున్నారు. ఈ పరిస్థితి గత ఏడాది కాలంగా కొనసాగుతున్నడంతో ప్రజలు విసిగి వేసారి పోతున్నారు. లక్ష్మీదేవి పేట గ్రామపంచాయతీ పరిధిలోని రాజేశ్వరరావు పల్లె లో సుమారు రెండు విద్యుత్ స్తంభాల పొడవు న కొడుకు ఇరువైపులా చెత్త చెదారము పిచ్చి చెట్లతో ఉంటుంది. గ్రామస్తులకు సిసి రోడ్డు ఏర్పాటు చేసినప్పటికీ వీధిలైట్లు ఏర్పాట్లు గ్రామపంచాయతీ పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు వీధి స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలు అమర్చాలని కాలనీవాసులు అప్పటి సర్పంచిని కోరగా అతను పంచాయతీ సిబ్బందితో నాలుగు కర్రలను ఏర్పాటు చేసి విద్యుత్ సర్వీస్ వైర్ ను అమర్చి వీధిలైట్లను ఏర్పాటు చేశారు. అయితే ఈ వీధిలైట్లు వెలగాలంటే ప్రతి రోజు విద్యుత్ వైర్లను తగిలించాల్సి ఉంటుంది. నిత్యం ఈ రహదారి వెంట ప్రజలు కాలినడకన వెళ్తుంటారు. అయితే సుమారు 200 మీటర్ల పొడవునా వీధిలైట్లు లేకపోవడంతో కారు చీకట్లు కమ్ముకుంటున్నాయి. ఈ రహదారి వెంట నిత్యం విషసర్పాలు రోడ్డుపై స్వైర విహారం చేస్తుంటాయి. విద్యుత్ స్తంభాల అమర్చి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరినప్పటికీ పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కేవలం రెండు విద్యుత్ స్తంభాల అమర్చితే ఈ సమస్య తీరుతుందని తెలిసినప్పటికీ పట్టించుకునే నాథుడే లేడు ఇప్పటికైనా ములుగు జిల్లా కలెక్టర్ స్పందించి మా కాలనీకి స్తంభాలు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.